0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 46 విశాఖపట్నం, 24 నవంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జగన్ సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వెనుక అర్థిక అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తు వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్ఞంపై హైకోర్టు స్పందించింది. ఈ పిల్‌పై గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం సీఎం వైఎస్ జగన్‌తో పాటు మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ పిల్‌కు విచారణార్హత లేదని ప్రభుత్వ న్యాయ వాదులు వాదించినా హైకోర్టు మాత్రం నోటీసులు జారీ చేసింది.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భారీ ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. దేశంలో (మిగతా 2లో)

బాధిత మత్స్యకార కుటుంబాలకు సంపూర్ణ సహకారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఈ నెల 19వ తేదీన జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని, దానిలో భాగంగా తక్షణమే స్పందించి రూ.7,11,76,000 ప్రకటించి హుటాహుటిన సంబంధిత చర్యలు తీసుకుందని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ మరమ్మతుల కోసం 80 శాతం సహాయం అందించామనని తెలిపారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వివిధ పథకాల రూపంలో మత్స్యకార కుటుంబాలకు అర్థిక పరమైన సహకారం అందించామని గుర్తు చేశారు.

ఫిషింగ్ హార్బర్ జిరో జెట్టీలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సాయం కింద రూ.7.11 కోట్లు అందజేసింది. బోట్లలో పని చేసే సుమారు 400 మందికి రూ.10 వేల చొప్పున అందించి తన ఉదారతను చాటుకుంది.

దీనిలో భాగంగా గురువారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఐ.టి.డి. (మిగతా 2లో)

ప్రపంచ దేశాలను కలవరపెడుతోన్న చైనా కొత్త వైరస్



ప్రపంచ దేశాలను వణికించేందుకు మరో కొత్త వైరస్ రాబోతోంది. కరోనా మహమ్మారి పురుడు పోసుకున్న చైనా దేశంలోనే ఇది గుర్తించబడడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. అంతుచిక్కని నిమోనియా వ్యాధితో స్కూలు విద్యార్థులు పదుల సంఖ్యలో ఆస్పత్రి పాలవుతుండడంతో దీని తీవ్రతను వైద్యులు అంచనా వేయలేకపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా ఇప్పటికే బీజింగ్, లియానింగ్ సిటీల్లోని ఆస్పత్రులు బాధితుల విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్తనాదాలతో భయానకంగా దర్శనమిస్తున్నాయి. అక్కడి తాజా పరిస్థితులు కరోనా మిగిల్చిన చేదు జ్ఞాపకాలను, భయాలను పునరావృతం చేసేలా ఉన్నాయని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఈ మిస్టరీ నిమోనియా అతి వేగంగా వ్యాపిస్తుండటంతో స్కూల్ల మూసివేత తప్పదని ఇప్పటికే స్థానిక మీడియా కథనాలను ప్రచురించాయి.

కరోనా సంక్షోభాన్ని గుర్తుకు తెస్తోంది : ఈ నిమోనియా వ్యాధి బాధిత పిల్లల్లో తీవ్రమైన జ్వరం, ఊపిరితిత్తుల్లో మంట వంటి అసాధారణ లక్షణాలు ఉన్నట్టు కనిపిస్తున్నట్లు సమాచారం. అయితే ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో కనిపించే దగ్గు, ఇతర లక్షణాలు ఈ వ్యాధిలో కనిపించడం (మిగతా 2లో)

నాడు-నేడు స్ఫూర్తితో వర్సిటీ హాస్టల్స్‌కు కొత్తరూపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల విద్యార్థినుల వసతి గృహం, విద్య ప్రగతి భవన్ అధునీకరించి గురువారం ప్రారంభించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా హాజరై విద్యార్థులతో హాస్టల్ గదులను ప్రారంభింప చేసారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, వార్డెన్ ఆచార్య టి.వినుత, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య బి.మునిస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పథకం స్ఫూర్తితో ఆంధ్ర విశ్వవిద్యాలయం హాస్టల్స్‌ని పూర్తిస్థాయిలో అధునీకరించడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తిస్థాయిలో చేస్తున్నామన్నారు. ప్రధానంగా విద్యార్థినుల హాస్టల్స్‌ని అధునీకరించి, విద్యార్థులకు ఉపయుక్తంగా సిద్ధం చేసామన్నారు. వర్సిటీలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి అవసరాలకు (మిగతా 2లో)

మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై వాదనలు పూర్తి

విచారణ వాయిదా

మద్యం అనుమతుల కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసు విచారణను హైకోర్టు ఈ నెల 27కి వాయిదా వేసింది. గత ప్రభుత్వ హయాంలో పలు మద్యం కంపెనీలకు చంద్రబాబు ఆక్రమంగా అనుమతులు ఇచ్చారంటూ సీఐడీ ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే.

విచారణ సందర్భంగా సీఐడీ తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపించగా చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ప్రతిపాదన పంపారని నాగముత్తు వెల్లడించారు. ఎక్సైజ్ కమిషనర్ ప్రతిపాదనను నాటి మంత్రిమండలి కూడా ఆమోదించిందని (మిగతా 2లో)

కల్యాణమస్తు, షాదీ తోఫాతో వధువు తల్లితండ్రులకు ఆర్థిక చేయూత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, దివ్యాంగులు, భవన కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా ద్వారా వారి తల్లుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం వై.ఎస్.ఆర్ కళ్యాణమస్తు, వై.ఎస్.ఆర్ షాదీ తోఫా నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించి, బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమచేశారు. జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగింది.

ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై - సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 255 మంది లబ్ధిదారులకు వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.ఎస్.ఆర్ షాదీ తోఫా ద్వారా రూ.1 కోటి 57 లక్షల 50 వేలను పంపిణీచేస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందులో 65 బిసి - ఎ జంటలకు రూ.34 లక్షలు, 49 బిసి - బి జంటలకు రూ.24.25 లక్షలు, 89 బిసి - డి జంటలకు రూ.46.25 లక్షలు, 8 బిసి - ఇ జంటలకు రూ.4.50 లక్షలు, 36 ఎస్.సి జంటలకు రూ.38.20 లక్షలు, 2 ఎస్.టి జంటలకు రూ.2.40 లక్షలు, ఒక భవన నిర్మాణ కార్మికుల జంటకు 40 వేలు, 5 దివ్యాంగ జంటలకు రూ.7.50 లక్షలు మంజూరు అయ్యాయన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడం, పిల్లల చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువు తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వై.యస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.యస్.ఆర్ షాది తోఫా పథకాలతో ఆర్థిక కారణాలతో మధ్యలోనే విద్యను నిలిపివేసే అవకాశం బాగా తగ్గుతుందని అన్నారు. సామాజిక మార్పులో ఇది ఒక విశిష్టమైన పాత్రను పోషిస్తుందని చెప్పారు. ఈ పథకాల క్రింద పేద కుటుంబాలకు చెందిన ఎస్.సి, ఎస్.టి, బిసి,మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లల వివాహాలకు అర్థిక చేయూత అందజేయడం జరిగిందని, ఇది ఎంతో సహాయంగా ఉంటుందని కలెక్టర్ (మిగతా 2లో)

సుప్రీంకోర్టు మొట్టమొదటి మహిళా జడ్జి ఫాతిమా బీవీ కన్నుమూత

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చరిత్రలో మొట్టమొదటి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ కన్నుమూశారు. కేరళలోని కొల్లాంలో (మిగతా 2లో)

ఎన్నికల సమయంలో మావోయిస్టుల బిగ్ స్కెచ్

తెలంగాణ ఎన్నికల వేళ ఒకపక్క శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించిన పోలీసులు, మరొక తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల కదలికల పైన ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో మావోయిస్టుల కదలికలు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపాయి. దీంతో తెలంగాణ-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అటవీ ప్రాంతాలను, ఏజెన్సీ ప్రాంతాలను పోలీసులు జల్లెడ పడుతున్నారు.

రాజకీయ నేతలు, పోలీసులు టార్గెట్‌గా మావోయిస్టులు భారీ స్కెచ్ వేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎన్నికల వేళ విధ్వంసం సృష్టించేందుకు ప్లాన్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో అడుగడుగూ కుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఎన్నికలు జరుగుతున్న ఇతర రాష్ట్రాలలోనూ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు ఇప్పటికే పిలుపునిచ్చారు.

ఇక తాజాగా పార్టీ యాక్షన్ టీమ్లను రంగంలోకి దింపినట్లు ములుగు జిల్లాలో కొన్ని పోస్టర్లు వెలిశాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరిస్థితి అలర్ట్‌లో ఎన్నికలకు మూడు రోజుల ముందు మావోయిస్టులు కౌంటర్ ప్రాంతానికి వచ్చిన బిజెపి నేత రతన్ దూబేను, అదే పార్టీకి చెందిన పోలీస్ ఇన్ ఫార్మర్ బిర్జూ తారమ్‌ను కాల్చి చంపారు.

ఇక రాష్ట్రవ్యాప్తంగా 614 పోలింగ్ స్టేషన్లను మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్‌లుగా గుర్తించిన ఎన్నికల అధికారులు అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. మావోయిస్టులను పట్టుకునేందుకు కూంబింగ్ ఆపరేషన్లు కొనసాగిస్తూ, డ్రోన్ కెమెరాలతో అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

ఇప్పటికే (మిగతా 2లో)

యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి

కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.

ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.

క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తుల క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్న క్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.

సుమారు 35 ఏళ్లుగా విశాఖపట్నంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న

పతంజలి యోగా కేంద్రం సందర్శించండి

పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్డి ఎదురుగా, కళ్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ బంక్లన్, ఎంవీపీ కోలని, విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440032250

యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

రూ.8.55 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పాడేరు/ముంచంగి పుట్, (విశాఖ సమాచారమ్): ముంచంగిపుట్టు మండలంలో రూ.8.55 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురువారం శంకుస్థాపన చేశారు. బుంగాపుట్ నుంచి పులి జల్ల వరకు రూ.5.20 కోట్లతోనూ దోడుపుట్ బీటీ రోడ్డు నుంచి బీటి చంప వరకు రూ3.20 కోట్లతోనూ పననపుట్‌లో మరో రూ.15 లక్షలతోనూ మట్టి రోడ్డు నిర్మాణ పనులకు సుభద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపంలో సంపదను పంచుతూ పోతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదనే వారందరూ గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని ఒకసారి చూసి మాట్లాడాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి గిరిజన ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనకు ఎంత ప్రాధాన్యమిచ్చిందనే అంశాన్ని గత టిడిపి పాలనకు ప్రస్తుత వైయస్సార్సీపి పాలనలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఒకసారి బేరీజు వేస్తే స్పష్టమైన అవగాహన విమర్శించే వాళ్ళందరికీ వస్తుందన్నారు. గిరిజనులంతా తరతరాలుగా విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని గుర్తు చేస్తూ ఆ పోరాట స్ఫూర్తిని నిజం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈరోజు పాడేరు ఐటిడిఎ పరిధిలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, నూతన పాఠశాల నిర్మాణం, ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం, పౌష్టికాహారం అందించడం చేస్తున్నారన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్ నిర్మాణాలు శరవేగంగా జరిగాయన్నారు. ఇంకా కొన్నిచోట్ల జరగాల్సి ఉందని చెప్పారు. పాఠశాలల నిర్మాణం గానీ సచివాలయం నిర్మాణం గానీ అర్హతలు, వెల్నెస్ సెంటర్లు నిర్మాణం ఇవన్నీ అభివృద్ధి కిందకు వస్తాయన్న విషయాన్ని మరిచి ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళందరూ కళ్ళు తెరిచి చూడాలని చెప్పారు. మిషన్ కనెక్ట్ పాడేరులో భాగంగా ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రూపొందించిన నమూనా ఆధారంగా ఈరోజు కూడా ఇప్పటికీ రహదారి లేని గ్రామాలకు ఆ సౌకర్యం కల్పించే విధంగా చక పనులు జరుగుతున్నాయన్నారు. ఇది రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మన ఐటీడీఏ పరిధిలోనే జరుగుతున్నాయన్నారు. ముంచంగిపుట్టు మండలంలో ప్రతి గ్రామానికి కొన్నివిటి ఉండేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు బుంగాపుట్ నుంచి పులి జల్ల వరకు దోడుపుట్ బిటి రోడ్డు నుంచి బిటిచంప వరకు రూ.8.55 కోట్లతో బిటీ రోడ్డు నిర్మాణం చేసుకునేందుకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఇది కాకుండా పననపుట్టులో మరో రూ.15 లక్షలతో మరో మట్టి రోడ్డు వేయబోతున్నట్లు చెప్పారు. ఇవి మాత్రమే కాకుండా బుంగాపుట్టు, బూచిపుట్టు, దారలా, జోలాపుట్టు, కుమ్ముడ తదితర పంచాయతీల్లో ఉన్న మారుమూల గ్రామాలకు కూడా త్వరలో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాటి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు.

వాస్తవాలు దాచేస్తూ గిరిజనులు మోసం చేస్తున్న టిడిపి నేతలు

ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలానికి చెందిన కొందరు టిడిపి నేతలు వాస్తవాలను దాచిపెట్టి గిరిజనులకు తప్పుడు సమాచారం ఇచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. తాను జడ్పీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ఏజెన్సీ ప్రాంతంలో డోలి మోతలు అరికట్టాలని ఉద్దేశంతో ప్రతి గ్రామానికి కొన్నివిటి ఉండేలా రహదారి సౌకర్యం కల్పించే విధంగా నిరంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో చర్చించడం క్రమక్రమంగా ఒక్కొక్క రహదారి మంజూరు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. కానీ కొందరు టిడిపి నేతలు అమాయక గిరిజనులకు తప్పుడు సమాచారం ఇచ్చి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నం చేస్తున్న విషయం మరోసారి స్పష్టమైనదన్నారు. ఈరోజు రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వాటిలో బీటి చంప రహదారి నిర్మాణానికి ఈనెల 10వ తేదీన నిధులు మంజూరు అయ్యాయని ఆ సమయంలో జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఎన్నికే ఆ మరుసటి రోజు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉండడం కొన్ని వ్యక్తిగత పనులు వలన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కాస్త ఆలస్యమైందని ఈ క్రమంలో కొందరు టిడిపి నాయకులు వారి చిల్లరతనాన్ని బయట పెట్టుకున్నారన్నారు. బీటిచంప బీటీ రోడ్డుకు తానే నిధులు తెచ్చానని అక్కడ గిరిజనులను నమ్మించి రాజకీయం చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. పాపం అమాయక గిరిజనులు ఎవరు ఏది చెప్పినా అదే నిజమని నమ్మే పరిస్థితి ఉందని అందుకే టిడిపి నేతలు చెప్పినదాన్ని వాళ్లు నమ్మగలిగారని చెప్పారు. తాను నిరంతరం కలెక్టర్ గారితోనూ ప్రభుత్వంతోనూ చర్చించి ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే జడ్పీ చైర్ పర్సన్ ఉన్నా ఇక్కడ రోడ్డు మంజూరు చేయించలేకపోయారని తానే ఈ రోడ్డును మంజూరు చేయించానే టీడీపీ నేతల ప్రచారం ప్రజలంతా ఈ నాలుగు రోజులుగా గమనించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాడే అబద్ధాలు ఆడతారు అనుకుంటే కింద స్థాయి క్యాడర్ కూడా దానికి మించినట్లు ఉన్నారని అనేందుకు ఈ ఘటన ఒకటే సాక్ష్యమన్నారు. నిధులు మంజూరు చేయించిన వ్యక్తులు ఎందుకు కొబ్బరికాయ కొట్టి పనులు చేయుంచకోలేకపోయారో చెప్పాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి తప్పుడు మాటలు తప్పుడు ప్రచారాలు చేసి 2024లో ఓట్లను గుంజుకోవాలని చూస్తున్నారని సుభద్ర గారు చెప్పారు. పేదల పక్షాన నిలిచేది కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని పేర్కొన్నారు. జలిల నాబీనా, దోడుపుట్టు సర్పంచ్ వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచులు పోరం అధ్యక్షులు రమేష్, మాకవరం సర్పంచ్ గంగాధరం, జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, జోలాపుట్టు ఎంపీటీసీ కమల, జలిల సర్పంచ్ భాగ్య, ఏనుగురాయి సర్పంచ్ సిరగం నర్సింగరావు, సీనియర్ నాయకుడు అర్జున్, తిరుపతి, దామోదరం గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాంగం
శుక్రవారం 24-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం
తిథి : శు. ద్వాదశి సా. 06.25
నక్షత్రం : రేవతి సా. 04.01
వర్జ్యం : లేదు

25న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగదారులకు విద్యుత్తు సరఫరా ఉండదని తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీ సీఎల్) నర్సీపట్నం ఈఈ వి.డి.వి.రామకృష్ణ తెలిపారు. ఉప కేంద్రంలో లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు లయవర్ధన్

చోడవరం, (విశాఖ సమాచారమ్): త్రిపుర రాష్ట్రం అగర్తలలో ఈనెల 23 నుంచి జరిగే జాతీయ స్థాయి అండర్ -17 యోగా పోటీలకు చోడవరానికి చెందిన గొంతిన లయవర్ధన్ ఎంపికయ్యారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపడంతో ఈ అవకాశం లభించిందని యోగా గురువు పుల్లేటి సతీష్ చెప్పారు.

9వ వార్డులో ఎంవివి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 9వ వార్డులో ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే.." కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని ఎంవివి సత్యనారాయణ అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే..." కార్యక్రమంలో భాగంగా 9 వ వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతిదాస్ ఆధ్వర్యంలో గురువారం 9వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీ (21086029) ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం మరియు అభివృద్ధి పనుల వివరాలు బోర్డు ఓపెనింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహ సాధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

జగన్ సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

ఎక్కడా లేని పథకాలు కూడా ఏపీలో ఉన్నాయి. అయితే ఏటి వెనుక ఆర్థిక అక్రమాలు జరుగుతున్నాని, వాటిపై సీబీఐ విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని కోరుతూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

దీన్ని విచారించే విషయంలో ప్రభుత్వం తరపున హాజరైన ఏజీ శ్రీరాం సుబ్రమణ్యం అభ్యంతరం తెలిపారు. అసలు ఈ పిల్ కు విచారణార్హత లేదని వాదించారు. అయితే హైకోర్టు మాత్రం రఘురామ పిల్ లో పేర్కొన్న 41 మంది ప్రతివాదులకు నోటీసులు పంపింది.

మరోవైపు రఘురామ దాఖలు చేసిన పిల్ విచారించే అంశంపై ఆయన తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. రఘురామ పిల్ దాఖలు చేశారని తెలియగానే ప్రభుత్వం ఏటికి సంబంధించిన రికార్డులు ధ్వంసం చేసిందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అనంతరం ఈ పిల్ పై విచారణను వచ్చే నెల 14కి వాయిదా వేసింది.

బాధిత మత్స్యకార కుటుంబాలకు సంపూర్ణ సహకారం

మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వానువల్లి గణేష్ కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథ్, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్ తదితరులు పాల్గొని బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు.

చెక్కుల పంపిణీ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని, సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించిన తీరు అమోఘమని, 48 గంటలు ముగిసే లోపే తక్షణ సాయం కింద రూ.7.11 కోట్లు అందజేయటం మత్స్యకారుల చరిత్రలోనే మరిచిపోలేని రోజని పేర్కొన్నారు. ఏ ఒక్కరికీ కూడా ఇబ్బంది లేకుండా సాయం అందించాలని ముఖ్యమంత్రి సూచించారని గుర్తు చేశారు. ఈ ఘటనలో మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అన్ని సందర్భాల్లోనూ అండగా నిలుస్తూ వస్తోందని, సకాలంలో మత్స్యకార భరోసా, డీజిల్ రాయితీ, వేట నిషేధ కాల పరిహారం అందిస్తోందని పేర్కొన్నారు. హార్బర్ నవీకరణ నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించామని, బోట్లు కొనుగోలుకు రుణ సదుపాయం కల్పించామని వివరించారు. అలాగే బయోడిగ్రేడబుల్ బోట్లకు కూడా భవిష్యత్తులో రాయితీ ఇస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో ఎవరైనా మెకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేసుకున్నట్లయితే 75 శాతం రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కూలీలకు కూడా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు.

కళాసీలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం

సంఘటన గురించి తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చలించిపోయారని తి.తి.దే. మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఆయన స్పందించిన తీరు అమోఘమని, సాంకేతిక నిబంధనలవీ చూడకుండా ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాని చెప్పారని పేర్కొన్నారు. స్థానిక మత్స్యకార సోదరుల విజ్ఞప్తులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళానని చెప్పారు. దానిలో భాగంగానే బోట్లలో పని చేసే సుమారు 400 మందికి రూ.10 వేల చొప్పున అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ప్రమాద ఘటన చాలా దురదృష్టకరమని, ఇలాంటివి మళ్లా జరగకుండా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. పరిహారం డబ్బులను మత్స్యకార సోదరులు మంచి పనికి ఉపయోగించాలని, బోట్లను తక్షణమే మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు. ఒక వేళ డబ్బులు సరిపోక పోతే రుణ మంజూరు రూపంలో తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. హుద్హుద్ తుఫాను సమయంలో నష్టపోయిన మత్స్యకార సోదరులకు కూడా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి మంచి మనసు ఉంది

అనంతరం ఎంపీలు మోపిదేవి వెంకట రమణ, ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వానువల్లి గణేష్ కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటిస్తూ స్పందించిన తీరు అదర్శనీయమని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మంచి మనసు ఉందని, అందుకే గతంలో ఎవరూ స్పందించని విధంగా స్పందించి పెద్దయెత్తున సాయం అందించారని ప్రశంసించారు.

కార్యక్రమంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, స్థానిక అర్డీవో హుస్సేన్ సాహెబ్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ చందర్, హార్బర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జానకి రామ్, పలువురు మత్స్యకారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచదేశాలను కలవరపెడుతోన్న చైనా కొత్త వైరస్

లేదని వైద్యులు ధృవీకరించారు. ఇప్పటికే బీజింగ్, లియోనింగ్ ఆస్పత్రులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. దీంతో తాజా పరిస్థితులు మునుపటి కరోనా సంక్షోభాన్ని గుర్తుకు తెస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అలా బయటపడింది : అయితే, చైనాలో ఏం జరిగినా అది తీవ్ర రూపం దాల్చే వరకూ బాహ్య ప్రపంచానికి తెలియకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే చైనా ఈ వ్యాధి వ్యాప్తి విషయంలోనూ అలానే ప్రవర్తించింది. అయితే, ప్రపంచదేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధులను ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫామ్ ప్రొమెడ్ చైనాలో ఈ తాజా నిమోనియా వ్యాప్తి గురించి బయటపెట్టింది. ఈ శ్వాసకోశ వ్యాధి చైనాలో ఎప్పుడు మొదలైందో స్పష్టంగా తెలియదని, అలాగే పెద్దలు ఈ వ్యాధికి గురయ్యారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు. మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా వ్యాప్తి గురించి కూడా ఈ సంస్థనే 2019లో మొదట హెచ్చరించింది. దీని తీవ్రత, వ్యాప్తికి సంబంధించి వార్తలు బయటకు రావడంతో ఇది మరో మహమ్మారికి మారుతుందేమో అని ప్రపంచదేశాలు కలవరపడుతున్నాయి.

నాడు-నేడు స్ఫూర్తితో వర్జిబీ హాస్టళ్లకు కొత్తరూపు

అనుగుణంగా నూతన హాస్టల్స్ నిర్మాణం జరుపుతున్నామన్నారు. క్యాంపస్‌కు చేరువలో ఏలయినంత ఎక్కువ మందికి హాస్టల్ వసతికల్పన చేపడుతున్నామన్నారు.

హాస్టల్ భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తూ గదులు, టాయిలెట్స్, కిచెన్ వంటివి పూర్తిగా ఆధునీకరించారు. విద్యార్థులకు ఉపయుక్తగా గదులలో బెడ్‌లను ఏర్పాటు చేసారు. నూతనంగా పెయింటింగ్ వేయించి, ఎలక్ట్రికల్ పనులు సైతం పూర్తిచేసారు. సుందరంగా హాస్టల్ ప్రాంగణాన్ని తీర్చిదిద్దడం పట్ల విద్యార్థులు అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై వాదనలు పూర్తి

కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన ఫైలుపై అప్పటి రెవెన్యూ స్పెషల్ సీఎస్ సంతకాలు కూడా చేశారని నాగముత్తు వివరించారు. ప్రివిలేజ్ ఫీజు రద్దు చంద్రబాబు వ్యక్తిగత నిర్ణయం కాదని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో, కోర్టు లిఖితపూర్వక వాదనల సమర్పణ కోసం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

కల్యాణమస్తు, షాదీ తోఫాతో వధువు తల్లితండ్రులకు ఆర్థిక చేయూత

తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కంచరపాలెంకి చెందిన ఏితాని ప్రశాంతి వై.ఎస్.యస్.ఆర్ కళ్యాణమస్తు ఆర్థిక సాయం అందడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రితో తన మనోగతాన్ని పంచుకున్నారు. తమ గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పథకం క్రింద లబ్ధి కలుగు తుందని, ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వై.యస్.ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా మంచి కార్యక్రమమని కొనియాడారు. మూడు మాసాల క్రితమే తనకు వివాహం అయిందని, సచివాలయ సిబ్బంది ద్వారా ఈ పథకం గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకుంటే వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు క్రింద తనకు రూ.50వేల మంజూరైనట్లు తెలిపారు. తమది చాలా పేద కుటుంబమని, ఆర్థికంగా వెనుదుండుగా ఉండే తన తండ్రి గత ఏడాది జనవరిలో మృతిచెందారని చెప్పారు. ఇటువంటి పరిస్థితిల్లో ఏ ఆదారం లేని తమ తల్లికి రూ.2,750ల పింఛను పింఛను తమ ప్రభుత్వం వలన అందుకుంటుని అన్నారు. కరోనా సమయంలో రూ.3లక్షల కవరేజ్ లభించినది, వై.ఎస్.ఆర్ చేయూత క్రింద లభిస్తున్న ఆర్థిక సాయంతో తమ అత్త చిన్న కిరాణా వ్యాపారం చేసుకుంటున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. వై.యస్.ఆర్ కళ్యాణ మస్తు క్రింద అందే ఆర్థిక సహాయం తమకు ఎంతగానో ఆర్థికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వై.యస్.ఆర్ కళ్యాణమస్తు క్రింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని వృధా చేయకుండా ఉపయోగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాలు సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పి.సుజాత సత్య నారాయణ,రాష్ట్ర యాత సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పి.సుజాత నూకరాజు, రాష్ట్ర కాళింగ సంక్షేమాభివృద్ధి సంస్థ డైరక్టర్ బి.పద్మావతి, మహిళా శిశు సంక్షేమాభివృద్ధి ఉత్తరాంధ్ర రీజియన్ చైర్ పర్సన్ ఎం. మాధవి వర్మ, డిసిఎంఎస్ చైర్ పర్సన్ పి.చిన్నతల్లి పెంటా రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. రామా రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్.శోభా రాణి, జిల్లా బి.సి.సంక్షేమ అధికారి కె. శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్. జ్యోతిమాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె.మాధవి,గ్రామ,వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమదేవి, ఇతర అధికారులు, వధూవరులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు మొట్టమొదటి మహిళా జడ్జి ఫాతిమా బీవీ కన్నుమూత

అమె ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఫాతిమా బీవీ వయసు 96 సంవత్సరాలు. అనారోగ్యంతో బాధపడుతున్న అమె కొన్నిరోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సుప్రీంకోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశాక కేరళలోని పత్తనంతిట్టలో నివాసం ఉంటున్నారు. ఫాతిమా బీవీ సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి మాత్రమే కాదు, జాతీయ మానవ హక్కుల కమిషన్ మొట్టమొదటి చైర్ పర్సన్ కూడా. అంతేకాదు, ముస్లిం వర్గం నుంచి గవర్నర్ గా నియమితులైన తొలి మహిళ కూడా అమే. జస్టిస్ ఫాతిమా బీవీ గతంలో తమిళనాడుకు గవర్నర్ గా వ్యవహరించారు.

దేశ న్యాయ వ్యవస్థల్లో వివిధ స్థాయుల్లో పనిచేసిన ఫాతిమా బీవీ 1989లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1992లో పదవీ విరమణ చేశారు. అంతకుముందు అమె ఇన్ కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రైబ్యునలర్ లో జ్యుడిషియల్ మెంబర్ గానూ వ్యవహరించారు.

ఎన్నికల సమయంలో మావోయిస్టుల బిగ్ స్కెచ్

పలువురు రాజకీయ నాయకులకు బెదిరింపు లేఖలు రాస్తున్న మావోయిస్ట్ పార్టీ యాక్షన్ టీమ్ కదలికలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఇటీవల మావోయిస్ట్ పార్టీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు కూడా వేసింది. ఈ క్రమంలో మావోయిస్ట్ యాక్షన్ టీమ్ పేర్లను సైతం విడుదల చేశారు.

ఇక ఎన్నికల హడావిడిలో భాగంగా ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా దండకారణ్యం అటవీ సరిహద్దు జిల్లాల రాజకీయ నాయకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఏజెన్సీలో విస్తృతంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 24-11-2023

క్షీరాబ్ధి ద్వాదశి నేడు

పూర్వము దర్భరాజు రాజ్యము పాగొట్టుకొని తమ్ములతో గూడి దైతవనమందుండగా, నచ్చటికి అనేక ఋషులతోఈ గూడి వ్యాసులవారు వచ్చారట . అట్లు వచ్చిన వ్యాసుని గని ధర్మరాజు తగుపూజలు సలిపి కూర్చొండబెట్టి తానును వారి యనుజు బొంది కూరుచుండి కొంతతడువు మాటలాడి యాయనతో 'స్వామీ! మీరు ఎల్లదర్శములను ఉపదేశించగిన మహానుభావులు. మీకు తెలియని దర్శనాక్షములు లేవు. మనుష్యులకు సర్వకామములను ఏ యుపాయము చేత సిద్ధింపునో సెలవిండు, అని యడుగగ వ్యాసుడు 'వాయన! మంచి ప్రశ్న చేసినావు. ఈ విషయమునే పూర్వం నారదమహాముని బ్రహ్మనడుగగా నాతడు సర్వకామప్రదములగు రెండు వ్రతములు చెప్పనాడు.క్షీరాబ్ధి ద్వాదశి వ్రతము, క్షీరాబ్ధి శయన వ్రతము అను నా రెండు వ్రతములలో క్షీరాబ్ధి ద్వాదశివ్రతమును నీకు జెప్పెదను వినుము. కార్తిక శుక్ల ద్వాదశి నాడు ప్రొద్దుకూఱుఉకన తర్వాత పాలసముద్రము నుండి లేచి మహావిష్ణువు సమస్త దేవతల తోడును, మునులతోడును, లక్ష్మి తోడను గూడి బృందావనమునకు వచ్చి యుండి, యొక ప్రతిజ్ఞ చేసినాడు. ఏమనగా - ఏ మానవుడైనను ఈ కార్తిక శుద్ధ ద్వాదశి నాటి కాలమున నర్మదానులతో, దేవతలతో గూడి బృందావనమున వేంచేసియున్న నన్ను లక్ష్మీదేవితో గూడ పూజించి తులసిపూజచేసి తులసికథను విని భక్తితో దీపదానము చేయునోనాడు సర్వపాపములు వీడి నా సాయుజ్యమును బొందును. అని శపథము చేసినాడు గాన నీవును పుణ్యకరమైన ఈ వ్రతమును చేయుము, అని వ్యాసుడు చెప్పగా విని దర్భరాజు అయ్యా ఈ వ్రతము చేయవలసిన విధాన మెట్టిదో నాకు జెప్పమని యడుగగా వ్యాసిడిట్లు చెప్పదొడగెను. ' దర్భరాజా! ఏకాదశి నాడు ఉపవాసము చేసి ద్వాదశి పారణ చేసికొని సాయంకాలమున మరల స్నానము చేసి శుచియై తులసికోట దగ్గర చక్కగా శుద్ధి చేసి ఐదు వన్నెల ముగ్గుల పెట్టి పలువిధములా నలంకరించి తులసీ మూలమందు లక్ష్మీసహితుడైన విష్ణువును తులసిని భక్తితో సర్వోపచారములతోను బూజించి నైవేద్యమైన తర్వాత కొబ్బెర, బెల్లము, ఖర్జూరము, అరటిపండు, చెఱుకుముక్కలు సమర్పించి తాంబూలనీరాజనములూనగి మంత్రపుష్పము పెట్టి పూర్తి చేసి తులసీసహిత లక్ష్మీనారాయణ మహాత్మ్యమును దీపదాన ఫలమును విని యనంతరము బ్రాహ్మణునకు గంధపుష్ప ఫలాదులొసగి తృప్తిపరచి వ్రతము పూర్తిచేయవలెను. ఇట్లే మానవుడు చేసినను ఇష్టముంగాంచును. దర్భరాజుది విని దీపదాన మహిమను జెప్పునని యడుగగా వ్యాసుడు చెప్పుచున్నాడు. 'యుధిష్ఠిరా! దీపదానమహిమనెడు చెప్పగల్గును ? కార్తిక శుద్ధ ద్వాదశి దినమున బృందావన సమీపమున దీపదానము చేయవలెను. ఒక దీపదానమునే ఉప పాతకములు పోవును. నూటు చేసిన విష్ణు సారూప్యము గలుగును. అంతేకన్నునా జేసిన నా ఫలములు నేను జెప్పలేను. భక్తితో నొకవత్తితో దీపము బెట్టిన బుద్ధిశాలి యగును. నాలుగు వత్తులు వేసి వెలిగించిన రాజగును. వదివేసిన విష్ణుసాయుజ్యము నొందును. వేయువత్తులు వేసినచో విష్ణురూపుడగును. ఇది బృందావనములో వేసిన యెడల కురుక్షేత్రమందు జేసినంత ఫలము గలుగును. దీనికి ఆవునేయి మంచిది. నూవులనూనె మధ్యమము. తేనె యదమము. ఇతరములైన ఆడవునూనెలు కనిష్ఠము, ఆవునేయి జ్ఞానమోక్షములు నొసగును. నువ్వుల నూనె సంపదను కీర్తినిచ్చును. ఇప్పనూనె భోగప్రదము, ఆడవునూనె కామ్యార్థప్రదము, ఆందులో ఆవనూనె మిగుల కొరకలసిచ్చును. ఆవిసెనూనె శత్రుక్షయకారి. ఆముదము ఆయుష్సును నాశనము చేయును. బజ్జి నేయి పూర్వపుణ్యమును దొలగించును. పీనలో కొంచమైన ఆవునేయి కలిసిన దోషపరిహారమగును. ఈ దీపదానములవలనన్నే యింద్రాదులకు వారివారి పదవులు దొరకినవి. దీనివలన నసేక మహిమలు కలుగును. ద్వాదశి నాడు దీపదానము చేసిన శుద్రాదులను ముక్తిగాంతుడు. బృందావనమందొక మంటపము గట్టి వరుసగా దీపపంక్తులు పెట్టి యున్న నెవడు చూచి యానందపడునో వాని పాపములన్నియు నశించును. ఈ దీపదాన మహిమను విన్నవారు చదివినవారు మోక్షప్రాప్తులగుదురు.' అని చెప్పగా విని దర్భరాజు మహానందమును బొంది తులసీ మహత్మ్యమును జెప్పమని కోరగా వ్యాసుడు చెప్పుచున్నాడు. తులసీ మహిమ పూర్తిగా బ్రహ్మ కుదా చెప్పలేడు. అయినను ఆ బ్రహ్మ నారదునకు జెప్పినట్లు చెప్పుచున్నాను. కార్తికమాసమందు తులసిపూజ చేయువారుత్తమలోకమును బొందుదురు. తుదకు ఉత్తానద్వాదశినాడైనను తులసిపూజ చేయనివారు కోటిజన్మలు దండాలులై పుట్టుదురు. తులసిమొక్క వేసి పెంచినవారు దానికెన్ని వేళ్ళు పొరునో అన్ని మహాయుగములు విష్ణులోకమందుండుదు. తులసిదళములు కలిసిన నీట స్నానమాడినవారు పాపము వదలి వైకుంఠమునకు బోవుదురు. బృందావనము వేసినవారు బ్రహ్మత్మ్యము బొందుదురు. తులసి యున్న ఇంటిలో గావురము చేయుట, తులసితోట వేసి పెంచుట, తులసిపేరులు దాల్చుట, తులసిదళము భక్షించుట, పాపహారములు. తులసి యున్న చోటునకు యమకింకరులు రారు. 'యామ్యులే....' అను మంత్రమును బఠించు వారికి నే బాధయు నంటదు. యమకింకరులు దగ్గరకు రారు. ఈ తులసి సేవయందే ఒక పూర్వకథను జెప్పెద వినుము. కాశ్మీరదేశ వాసులగు హరిమేధసుమేధులును నిర్దజు బ్రాహ్మణులు తీర్థయాత్ర చేయుచుండి యొక స్థలమునో నొక తులసితోటను జూచిరి. చూచినతోడనే వారిలో సుమేధుడు భక్తితో బ్రదక్షిణ నమస్కారములు చేసెను. అది చూచి హరిమేధుడిదియేమి మని యడిగెను. సుమేధుడు ఇక్కడ నెండభాగ నున్నదని యొక మఱ్ఱిచెట్టునందకుబోరె తులసికథ నిట్లు చెప్ప దొడగెనిను. పూర్వము దేవాసురులు నముద్రము చిలికినప్పుడు దానియందు జరాచరము కల్పవృక్షము మొదలుగా నెన్నియో యుత్తమ వస్తువులు పుట్టెను. తర్వాత లక్ష్మీదేవి పుట్టెను. తర్వాత అమృతకలశము పుట్టెను. ఆ యమృతకలశమును జేత బూని మహానందము నొంది విష్ణువు ఆ కలశముపై నానందబాష్పములు విడువగా నందు ఈ తులసి పుట్టినది. ఇట్లు పుట్టిన తులసిని, లక్ష్మిని విష్ణువు పరిగ్రహించెను. ఇట్లు పరిగ్రహించి దేవుకతో తులసిని తొడమీద నుంచుకొని నీవు లోకములు పావనము జేయుగలదానవగు మని ప్రేమ మీఱ బలికెను. అందువలన నాదాయకునకు తులసియందు ఎక్కువ ప్రీతి కలిగియుండును. అందువలన నేను తులసికి మ్రొక్కెనను. అని యా బ్రాహ్మణుండు పలుకుచుండగానే యామఱ్ఱి పెళుచుమని విరిగి కూలెను. ఆ చెట్టు తొఱ్ఱలోనుండి ఇద్దరు పురుషులు వెలుపలకు వచ్చి దివ్యతేజముతో నిలిచియుండగా హరిమేధ సుమేధులు చూచి దివ్యమంగళ విగ్రహధారులైన మీ రెవరని యడిగిరి. నేనును బ్రహ్మార్థకునుని యీ చెట్టు తొఱ్ఱలో జేరి మీ దయవలన నేను శాపమోక్షణము నొందితిని' అని జెప్పె , రెండవవాని వృత్తాంతము చెప్పసాగెను. ' ఈయన పూర్వమొక మునికుమారుడిగానుండి గురుశుశూషకులవానము జేయుచుండి ఒక యపరాధము వలన బ్రహ్మరాక్షసునగు మని గురువు వలన శాపము బొంది యిట్లు నాతో గలసియుండెను. మేమిద్దఱమును మీదయ వలన బవిత్రులమైతిమి. ఇట్లు మమ్మగ్రహించినారు గాన మీతీర్థయాత్రావలను సిద్ధించినది.' అని చెప్పి వారిరువురు వారిఁదోమ బోవగానే బ్రాహ్మణులిద్దఱు అశ్చర్యానందములో మునిగి తులసి మహిమను బొగడుచు యాత్రముగింపుచునొ యింద్రజేగిరి. ఈ కథను విదరు విన్నను వారు సర్వపాపములు వదలి యుత్తమగతిని జెందుదురని బ్రహ్మ నారదునకు జెప్పెను.' అని వ్యాసుడు చెప్ప దర్భరాజా ! ఇట్లు క్షీరాబ్ధివ్రతము జేసి తులసికథ విన్నవారుత్తములగుదురు.

టెండర్లు మాత్రమే టెండర్లు
చదివి మక్కువ కల్గిన వారు, రుసుము నిలువలుంచిన బిడాలను మా వెబ్సైట్ www.sarkarialerts.com నందు తెలిసి కొని పాల్గొనగలరు.

సవరణ నెం. : ఈ-04-జెబిసీఎ-2023 తేది:21-11-2023 PUB/1278

బిందరు నెం. ఆటిసీ-01-బ్రిడ్జి-జెబిసీఎ-2023 సెలవుతో ఈ-బిందరు కోటేషన్ నెం. టీఆర్ఎం/సదరు/ జెబిసీ/27/2023, తేది :17-10-2023 క్రింద ప్రకటించబడినది.

మే.నెం.:- 1. టెండరు నెం. : ఆటిసీ-01-బ్రిడ్జి-జెబిసీఎ-2023 పని పేరు : గోరాబలి-కొత్తూరు స్టేషన్ నందు విజయవాడ-విశాఖపట్నం సెక్షన్‌లో గోరాబల నల్లపు వంతెన నెం. 248 పైన కొత్త వర్కింగ్ కేబుల్స్ యాంబర్స్‌తో ఒకవైపు లా వైండ్ లర్జ్ మరియు మరొక చివరన ఫిమేసు బాక్స్ గార్డ్ అండ్ లా వైండ్ లర్జ్ ఫిమేసు బ్రష్లెస్ 672 నెంబర్ల కొత్తవి పరిస్థాపన చేయుచూ ప్రస్తుతం గల వర్కింగ్ కేబుల్సు తొలగించి కొత్తవి ఫిక్స్ చేయుట మరియు పరికరాలు ఇన్నర్ గైడింగ్‌తో అమ్మబడును.

దీప్‌జజ్జ లైట్స్ మేనేజర్ (సరులు), విజయవాడ

సవరణ నెం. : ఈ-05-జెబిసీఎ-2023 తేది: 21-11-2023 PUB/1279

బిందరు నెం. ఈ-21-బ్రిడ్జి-జెబిసీఎ-2023 ఈ-బిందరు కోటేషన్ నెం. టీఆర్ఎం/సదరు/ జెబిసీ/29/2023, తేది: 15-11-2023 క్రింద విలువబడినది కడ్డుచేయబడినది. దయచేసి గమనించండి.

మే.నెం.:- 1. ప్రస్తుతం ఉన్నది : బిందరు నెం. : ఈ-21-బ్రిడ్జి-జెబిసీఎ-2023. ఇప్పుడు చదువుకోవలసినది : బిందరు నెం. : ఈ-21-వర్క్-జెబిసీఎ-2023.

A1760 దీప్‌జజ్జ లైట్స్ మేనేజర్ (సరులు), విజయవాడ

బిందరు సరుకులు/సేవలకు/ బిందరుదారులు, మరియు బిందరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
వేలం క్యాటలాగ్ నెం. MSS-WAT-BCA-004
(1) లాట్ నెం./క్యాటలాగ్: MSS-WAT-RGDA-BCA-20-23-1 (Misc-Static-Service-లద్దుబడిమెంట్ తోలి బ్యాచర్ అనర్హత కాక్స్)
వివరణ: రాయగడ రైల్వే స్టేషన్ వద్ద వ్యయాలేకలను తీసుకువెళ్ళుట కొరకు BOC అనర్హత/ప్రైవర్యు తోసహా ప్రకటనలతో కూడిన బ్యాచర్ అనర్హత కాక్స్, (BOCలు) సప్లయి, అనర్హషన్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
(2) లాట్ నెం./క్యాటలాగ్: MSS-WAT-VZM-BCA-13-23-1 (Misc-Static-Service-లద్దుబడిమెంట్ తోలి బ్యాచర్ అనర్హత కాక్స్)
వివరణ: విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద వ్యయాలేకలను తీసుకువెళ్ళుట కొరకు BOC అనర్హత/ప్రైవర్యు తోసహా ప్రకటనలతో కూడిన బ్యాచర్ అనర్హత కాక్స్, (BOCలు) సప్లయి, అనర్హషన్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
(3) లాట్ నెం./క్యాటలాగ్: MSS-WAT-CHE-BCA-12-23-1 (Misc-Static-Service-లద్దుబడిమెంట్ తోలి బ్యాచర్ అనర్హత కాక్స్)
వివరణ: శ్రీకాకుళం రోర్సు రైల్వే స్టేషన్ వద్ద వ్యయాలేకలను తీసుకువెళ్ళుట కొరకు BOC అనర్హత/ ప్రైవర్యు తోసహా ప్రకటనలతో కూడిన బ్యాచర్ అనర్హత కాక్స్, (BOCలు) సప్లయి, అనర్హషన్ మరియు మెయింటెనెన్స్ చేయుట.
లాటు వైశాలంభ తేదీ మలలుగు సమయములు: 30.11.20230 1100 గంటలకు (బు.వు. 11గంటలకు). లాటు మరగాన్న తేదీ & సమయము 30.11.20230 1130 గంటలకు (మ.వు. 1 కొరకు), 1140 గంటలకు (మ.వు. 2 కొరకు) మ. 1150 గంటలకు (మ.వు. 3 కొరకు). జరిమి పెంపుదలు: 0.2% శ్రేణులు/రోజులు: 1096 (బు.వు. మేరలుగుకు)
పూర్తి వివరాలు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్/ బాక్సర్
PR-801/O/23-24

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు

చోడవరం, (విశాఖ సమాచారమ్): సబ్బవరం మండలంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం. యలమంచిలికి చెందిన ముగ్గురు వ్యక్తులు గోపాలపట్నంలోని ఓ వివాహానికి వెళ్లి చోడవరం బంధువుల ఇంటికి కారులో వెళుతుండగా సబ్బవరం చోడవరం మధ్య అడ్డూరు సమీపంలోని కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మన్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విజయవాడ, (ఏజెబీ): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గురువారం మంద, బీరుపాడు గ్రామాల్లో జరిగింది. మండలంలోని మంద లో జరిగిన కార్యక్రమంలో బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి, ఎస్.సల్మాన్ రాజు, ఎంపీడీఓ హైమావతి, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలు గురించి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" చేపట్టడం జరిగిందని అని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వార ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, వంట సిలిండర్ల సదుపాయం, పారిశుద్ధ్య సౌకర్యాలు, గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రయోజనాలను చిట్ట చివరి లబ్ధిదారుని అందించటం వరకు కృషి చెయ్యడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వ్యాధులపట్ల అవగాహన, రైతులకు డ్రోన్ ద్వార వ్యవసాయ విధానాలపై అవగాహన, ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ కోసం లబ్ధిదారుల పేర్లు నమోదు చేసారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేత వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను అదే విధంగా పోషణ అభియాన్ ద్వారా తమకు ఏ విధంగా లబ్ధి చేకూరింది అనే విషయం పలువురు గ్రామస్తులు తెలియజేసారు. ప్రభుత్వ పథకాలు, సేవలు పై సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించడం జరిగింది.

సెక్రటేరియట్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు సుమారు ఎనిమిది వందలకు పైగా గ్రామస్తులు పాల్గొన్నారు. ఆయుష్మాన్ భారత్-12బీ ఏపిఎం ఉజ్జ్వల యోజన-61 బీ జన్ ధన్ యోజన-08బీ జీవన్ జ్యోతి బీమా యోజన-05బీ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్, పీఎం కిసాన్ సమాన్ బీపీఎం పోషన్ అభియాన్పీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్బీతదితర పథకాల అమలుకు చర్యలు అధికారులు చేపట్టడం జరిగింది.

అదేవిధంగా బీరుపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి, ఎస్.సల్మాన్ రాజు, ఎంపీడీఓ సచివాలయం మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, సుమారు ఏడు వందలమందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

సుగంధ ద్రవ్య పంటలపై శిక్షణ

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు మిరియాలు, పసుపు, అల్లం, దాల్చినచెక్క, ఇతర సుగంధ ద్రవ్య పంటల గూర్చి అరకు గిరిజన భవన్‌లో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ లో భాగంగా వ్యవసాయ పద్ధతులు, పంటల ముందు వినియోగించే సాంకేతిక పద్ధతులు, సుగంధ ద్రవ్యాల నాణ్యత మెరుగుదల పద్ధతులు, గ్రేడింగ్, క్షేత్ర స్థాయిలో సమన్వయ పరిష్కారం తదితర అంశాలపై శిక్షణను ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్.నంద్, స్పైసెస్ బోర్డ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి.కళ్యాణి, చింతపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ డా. వి.శివ కుమార్, డి ఎ ఎ టి సైంటిస్ట్ డా. వెంకట్ రావులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, సచివాలయ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పైనాపిల్ కోలనీ, మహిళా ప్రాంగణం నందు జరుగుచున్న ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమానికి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మాతా, శిశు సంరక్షణ చర్యలు చేపట్టవలెనని, మాతా మరియు శిశు మరణములు తగ్గించడంలో కీలక పాత్ర వహించవలెనని తెలియ చేశారు, మరియు 12 వారాలలోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, లేదా గర్భిణిగా గుర్తించిన వెంటనే సాధ్యమైనంత త్వరగా ANC నమోదు చేసి వారికి అందవలసిన సేవలు అనగా ఐరన్ ఫోలిక్ మాత్రలు, టి.టి., వ్యాధి నిరోధక టీకాలు మొదలగు సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. మరియు హై రిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్ సలహా పొందాలని మరియు ఆశా కార్యకర్తలందరూ కూడా ఇంటింటి సందర్శన చేసి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని తెలియచేశారు. హై రిస్క్ గర్భవతులు, రక్త హీనత గలవారిని గుర్తించి, ఐరన్ సుక్రోజ్ చికిత్స అందే చేయవలెనని తెలియచేశారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా ప్రోత్సహించవలెనని మరియు మాతృ, శిశు మరణాలు నంబవించకుండా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. 5% ఉచిత స్కాన్ లో భాగంగా ప్రతీ స్కానింగ్ కేంద్రం నందు గర్భిణీ స్త్రీకి ఉచితంగా స్కానింగ్ చేయించవచ్చు అని తెలియచేశారు.

అత్యవసర సమయములో 108 వాహనములో గర్భవతులకు దగ్గరలో గల సామాజిక ఆరోగ్య కేంద్రమునకు గాని, ప్రాంతీయ ఆసుపత్రికి గాని రిఫర్ చేయ మని తెలియచేశారు. మరియు 104, 102 వాహనాల సేవలు గర్భిణీ స్త్రీల విషయం లో వినియోగించాలని తెలియచేశారు.

జిల్లా మలేరియా అధికారి వారు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ మరియు ఫైలేరియా వంటి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమములు చేపట్టవలెనని మలేరియా మరియు డెంగ్యు నిర్మూలన ప్రాంతములలో ప్రత్యేక అవగాహన కార్యక్రమములు చేపట్టవలెనని తెలియచేశారు.

జిల్లా విస్తరణ మీడియా అధికారి, శ్రీ బి.నాగేశ్వర రావు వారు మాట్లాడుతూ జిల్లాలో PC&PNDT లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అని తెలియచేస్తూ అన్ని ప్రైవేటు, గవర్నమెంట్ ఆసుపత్రుల యందు స్కాన్ కేంద్రముల టిఫ్పా స్కాన్ యందు లింగ నిర్ధారణ చేయరాదని, ఒకవేళ ఏదైనా కేంద్రము నందు లింగ నిర్ధారణ చేసినట్లు తెలిసినచో చట్ట రీత్యా శిక్షార్హులని, ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారి వారికి తెలియచేయాలని మరియు జిల్లా కలెక్టర్ చైర్మన్ అని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సెక్రటరీ అని మిగతా అధికారులు మెంబెర్స్ గా గలరని ఈ కమిటీ సమావేశం 2 నెలలకొసారి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరుగుతుందని తెలియచేశారు. మన జిల్లాలో 1000 మంది పురుషులకు 948 మంది మాత్రమే స్త్రీలు కలరని, ఇది సమానంగా ఉండేలా చూడాలని, ఇది మిగతా లైన్ డిపార్ట్మెంట్స్ (ICDS, దిశ పోలీస్, ఎడ్యుకేషన్, పంచాయత్ రాజ్) వారితో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియచేశారు.

ఈ కార్యక్రమంనకు డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, మణికుమారి, DCM, శిక్షణ సిబ్బంది, నాగభూషణం, MPHEO, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక ఆకర్షణగా లోగో రూపొందించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అరకు-లంబసింగి వారసత్వం, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు మన జిల్లాకే స్వంతమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. గురువారం కలక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అరకు, లంబసింగి అందాలకు సంబంధించి నిర్వహించనున్న ట్యాగ్ లైన్ లోగో, ఫోటో ఫోటోల గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అరకు-లంబసింగి వారసత్వం, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు ప్రస్ఫుటించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా లోగోను, ట్యాగ్ లైన్ తయారు చేసి ఫోటోలకు పంపాలని తెలిపారు. సృజనాత్మక వ్యక్తులు ఈ ఫోటోలో పాల్గొని లోగో ట్యాగ్ లైన్ సారాంశాన్ని కుష్టంగా వివరించాలన్నారు. ఫోటోలో పాల్గొనేవారు అరకు-లంబసింగి అందం, సాంస్కృతిక వారసత్వం, సాదర ఆతిథ్యం సహజత్వం0 ప్రతిబింబించే లోగో, ట్యాగ్‌లైన్‌ని రూపొందించాలని కోరారు. ఫోటోలో పాల్గొనేవారు ఒక లోగో డిజైన్ ఒక ట్యాగ్‌లైన్‌ని మాత్రమె సమర్పించాలని, లోగో డిజైన్‌లు హై-రిజల్యూషన్ డిజిటల్ ఫార్మాట్‌లో ఉండాలని (JPEG/SVG/PNG). ట్యాగ్‌లైన్‌లను టెక్స్ట్ డాక్యుమెంట్ లేదా PDFలో explorearakulambasingi @gmail.com అనే అడ్రస్ కు డిసెంబర్ 25 లోగా ఇమెయిల్ ద్వారా పంపాలని కలెక్టర్ వివరించారు. ఫోటో పాల్గొనేవారు వారి పూర్తి పేరు, సంప్రదింపు సమాచారం, లోగో ట్యాగ్‌లైన్ వెనుక సంక్షిప్త సమాచారం (గరిష్టంగా 200 పదాలు) సమర్పించాలన్నారు. ఫోటో పాల్గొనదలచిన జిల్లాయేతరులు వైర్మన్ జిల్లా పర్యాటక మండలి, ASR జిల్లా A/c. నెం- 329202010047969 కు రూ.500 లు నిర్ణీత ఫీజు చెల్లించాలని, జిల్లాలో నివసిస్తున్న వారు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పాల్గొనవచ్చున్నారు. లోగో & ట్యాగ్‌లైన్ AP టూరిజం వారిచే నియమించబడిన ప్యానెల్ ద్వారా నిర్ణయించబడుతుందన్నారు. గెలుపొందిన లోగో, ట్యాగ్‌లైన్ దారుకు 25 వేల రూపాయల నగదు బహుమతి ఉంటుందని, మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలు అందించటం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ఇమెయిల్ ద్వారా తెలియజేయడమే కాకుండా ఫలితాలను అరకు టూరిజం వెబ్‌సైట్ (https://thearakutourism.com)లో కూడా ప్రకటిస్తామన్నారు.

అదేవిధంగా అందం, సంస్కృతి వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఫోట్గ్రఫీ పోటీలకు పోటాలు పంపాలని, విద్యాహిక ప్రతిభావంతులైన ఫొటోగ్రాఫర్లను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న ఈ రెండు పోటీలకు అన్ని స్థాయిల ఔత్సాహిక, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌లు పాల్గొని విభిన్న అంశాలను ఫొటోగ్రఫీలో ప్రదర్శించ వచ్చాన్నారు. ఈ పోటీలు 1. వన్యప్రాణులు మరియు ప్రకృతి, 2. వ్యక్తులు మరియు సంస్కృతి/జీవనశైలి, 3. ట్రావెలర్ యొక్క లెన్స్ ద్వారా అరకు, లంబసింగి గమ్యస్థానం గుండా వారి ప్రయాణం యొక్క కథను చెప్పే ఫొటోలు అనే మూడు అంశాలలో ఉంటుందన్నారు. ఫొటోగ్రఫీ పోటీలలో పాల్గొనేవారు గరిష్టంగా ఐదు ఫొటోగ్రాఫ్‌లను సమర్పించవచ్చును, ఫొటోలు తప్పనిసరిగా డిజటల్ ఫార్మాట్‌లో (JPEG లేదా PNG)10MB మించకూడదన్నారు. నాణ్యత కోసం అధిక-రిజల్యూషన్ చిత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫొటోగ్రాఫ్ లను 2024 జనవరి నాలుగవ తేదీ లోగా explorearakulambasingi@gmail.comకు ఇమెయిల్ ద్వారా పంపాలన్నారు. ఫొటోలో పాల్గొనదలచిన జిల్లాయేతరులు చైర్మన్ జిల్లా పర్యాటక మండలి, ASR జిల్లా A/c. నెం- 329202010047969 కు రూ.500 లు నిర్ణీత ఫీజు చెల్లించాలని, జిల్లాలో నివసిస్తున్న వారు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పాల్గొనవచ్చున్నారు. ఈ ఫొటోలో గెలుపొందిన మొదటి బహుమతికి రూ. 25 వేలు, రెండవ బహుమతికి రూ.15 వేలు, మూడవ బహుమతికి రూ.10 వేలు అందించటం జరుగుతుందని, తదుపరి పది మందికి ప్రశంసా పత్రాలు అందిస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు ఐటిడిఎ టూరిజం వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కన్సల్టెంట్ డి.హరిహర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధానికి ఎం.వి.ఆర్ బియ్యం బస్తాల వితరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 'అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న' అని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. చోడవరం మండలం వెంకన్న పాలెం గ్రామం లక్ష్మివారం జరిగే శ్రీనివాస కళ్యాణం నిమిత్తం అన్న సమారాధన కార్యక్రమానికి ఎం వి ఆర్ చేతుల మీదుగా పది బియ్యం బస్తాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో రోడ్ల మరమ్మత్తులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా లంకెలపాలెం నుండి అనకపల్లి వెళ్లే రోడ్లు భారీ గుంతల మయం కావడంతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తన సొంత నిధులతో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టారు.

గుంతలు పూడ్చి ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూనుకున్నారు. ఈ రోడ్డు యొక్క కాంట్రాక్టర్‌తో మాట్లాడి కొత్త రోడ్డు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం లో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కార్తిక మాసం శుద్ధ ఏకాదశి గురువారం సందర్భంగా ఆలయ మండపంలో శ్రీ గౌరీ పరమేశ్వరులు, శ్రీ లక్ష్మీ నారాయణలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయం ఎదురు సన్నాహాలు తాంబూలం మార్పిడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మళ్ల సాంబశివరావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో వరుడు తరుపున ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసి నాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజి దంపతులు, శివ సూర్యనారాయణ దంపతులు, పెంటకోట బాలకృష్ణ దంపతులు, కర్రి శివ దంపతులు, వధువు తరపున మళ్ల అప్పలనాయుడు దంపతులు, మళ్లసురేష్ దంపతులు, మళ్ల వెంకట అప్పల నరసింహం దంపతుల చేతుల మీదగా ఆలయ ప్రధాన అర్చకుల గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గీతా మహిళా మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో బవులవాడ పంచాయతీ పరిధిలో ఉన్న సీతమ్మ కాలనీ నుండి చోడవరం మెయిన్ రోడ్ వరకు ఎంపి నిధుల నుండి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి నూరిబాబు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జి వెంకట అప్పారావు, ఏ ఎం సి డైరెక్టర్ దాడి కుమార్, రామకృష్ణ, కన్నారావు, ఎంపీటీసీ తోటాడ విజయ్, సచివాలయం కన్వీనర్లు, వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ పే యూజర్లకు అలర్ట్

యాప్స్‌పై గూగుల్ సూచనలు



న్యూఢిల్లీ: గూగుల్ పే తన వినియోగదారుల కోసం కీలక సూచనలు చేసింది. భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ కోసం అధికంగా ఉయోగించే యూపీఐ యాప్‌ల జాబితాలో గూగుల్ పే కూడా ఉన్న విషయం తెలిసిందే. గూగుల్ పే ద్వారా లావాదేవీలు చేసే సమయంలో ఫోన్‌లో స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఉపయోగించవద్దని, వాటిని ఓపెన్ చేసి ఉంచొద్దని గూగుల్ సూచించింది.

ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు యూజర్ల మొబైల్‌లోని గూగుల్ పే యాప్ నుంచి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు సేకరించి బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తున్నట్లు గుర్తించి ఈ సూచన చేసింది. యూజర్లకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా మోసపూరిత లావాదేవీలు జరగకుండా అడ్డుకునేందుకు కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపింది.

గూగుల్ యాప్ ద్వారా జరిగే లావాదేవీల్లో సైబర్ నేరాల కట్టడికి తమవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొంది. యూజర్లు కూడా తమ వంతుగా కొన్ని సూచనలు పాటించాలని కోరింది. యాప్ ద్వారా చెల్లింపులు చేసేటప్పుడు ఫోన్లో ఉన్న స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఉపయోగించవద్దని స్పష్టం చేసింది.

థర్డ్ పార్టీ యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోమని గూగుల్ పే యూజర్లను కోరదని వెల్లడించింది. ఒకవేళ గూగుల్ పే ప్రతినిధిగా చెబుతూ థర్డ్ పార్టీ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోమని సూచించినా వాటిని నమ్ముద్దని తేల్చి చెప్పింది. దీనిపై వెంటనే గూగుల్ పేకు ఫిర్యాదు చేయాలని గూగుల్ వినియోగదారులకు సూచించింది.

గూగుల్ పేతో స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎందుకు ఉపయోగించొద్దంటే?

సైబర్ మోసగాళ్లు ఈ యాప్‌లను ఉపయోగించి మీ తరపున లావాదేవీలు చేయడానికి మీ డివైజ్‌ను కంట్రోల్‌లోకి తీసుకోవచ్చు. అంతేగాక, మీ డెబిట్ కార్డు వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. మీ ఫోన్‌కు పంపిన ఓటీపీని చూసి మీ ఖాతా నుంచి డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం ఉంది. గూగుల్ ఇచ్చిన సూచనలను సరిగ్గా అవగాహన చేసుకుని సైబర్ నేరగాళ్ళనుండి జాగ్రత్తపడండి.

శబరిమలలో రెడ్ అలెర్ట్.. అయ్యప్ప భక్తులకు బిగ్ అలెర్ట్!

కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కేరళ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడంతో వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కేరళ రాష్ట్రంలోని పతనంతిట్ట జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. ఈ నేపథ్యంలో ప్రకృతి విపత్తులు సంభవించే ప్రమాదం కూడా ఉందని చెప్పున్నారు.

23, 24 తేదీలలో వర్షాలు కొనసాగే ప్రమాదం ఉందని, కొండ ప్రాంతాలలో పర్యటించే వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొండచరియలు విరిగిపడడం వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వామి భక్తులకు కూడా అధికారులు కీలక ఆదేశాలను జారీ చేస్తున్నారు.

జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో శబరిమలకు వెళ్లే సమయంలో, తిరిగి ప్రయాణం చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని యాత్రికులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు సహాయక బృందాలు అలర్ట్‌గా ఉండాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన అధికారులు, శబరిమలకు వెళ్లే భక్తులు భారీ వర్షాల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

శబరిమలలో మండల మకర విళక్కు ఉత్సవాల నేపథ్యంలో భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుతం మండల పూజలో భాగంగా డిసెంబర్ 27వ తేదీ వరకు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. మకరజ్యోతికి ఇక డిసెంబర్ 31వ తేదీ నుంచి వచ్చే సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు అయ్యప్ప స్వామి వారికి మకర జ్యోతి పూజలు కొనసాగుతాయి.

మకర సంక్రాంతి రోజున సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు మకర జ్యోతి దర్శనంతో వార్షిక ఉత్సవాలు పతాక స్థాయికి చేరుకుంటాయి. అత్యంత ఘనంగా అయ్యప్ప వార్షిక వేడుకలు జరుగుతాయి. కాగా ప్రస్తుతం రెండు నెలల పాటు జరిగే వార్షిక మండలం-మకరవిళక్కు వేడుకల తీర్థయాత్రలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని శబరిమలలోని అయ్యప్ప స్వామి కొండపైకి వెళ్లే వేలాది మంది భక్తులకు భారీ వర్షం తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాంది.

పరవాడలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పూజ

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ చిరికి వారి చేలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. అయ్యప్ప పీఠం స్వాములు ఆధ్వర్యంలో గురుస్వామి పైల వెంకట్రావు స్వామి నేతృత్వంలో పడి పూజ ఘనంగా జరిగింది. విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యం స్వామి, లక్ష్మీ దేవి, శివపార్వతులు, మణికంఠ సన్నిధాన మందిరాన్ని అరటి దొప్పలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు, భక్తులు అయ్యప్ప స్వామి పాటలను, శరణుఘోషను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సి ఇ సి సభ్యులు పైల శ్రీనివాసరావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. గ్రామ పెద్ద పైల పోతునాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, పీఠాధిపతి పైల పైడింనాయుడు, వార్డు సభ్యులు పైల హరీష్, పీఠం స్వాములు చిరికి కృష్ణారావు, చీపురుపల్లి రఘు, గొర్లి శివ, కుబురెడ్డి రవి, బండారు గోపి, చిరికి అప్పారావు, అనిమిరెడ్డి లోవరాజు, పైల రామునాయుడు, అధిక సంఖ్యలో మహిళలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98 వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98వ జయంతి వేడుకలు K.V. శర్మ ఆధ్వర్యంలో వన్ టౌన్ నందున్న శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జహీర్ అహ్మద్ పాల్గొని, సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్, బృందం సభ్యులు మాట్లాడుతూ 'సాయిబాబా పుట్టపర్తిలో జన్మించి, 14 సంవత్సరాల వయసులోనే భక్తి మార్గంలో, సేవా మార్గంలో, పుట్టపర్తి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చి, గుండె సంబంధిత పేషెంట్లకు ఆసుపత్రులను కట్టించి మెరుగైన వైద్యాన్ని అందించారు' అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమల్ బెయిడ్, నండూరి రామకృష్ణ, ఎన్.ఎల్. రాథోడ్, పి. నారాయణ, డి. ఎస్. వర్మ, రాజ్ కుమార్, రాఘవేంద్ర మిశ్రా, కపిల్ అగర్వాల్, రవిశంకర్, సుమిత్, చక్రబొర్తి, కె.పి.శర్మ పాల్గొన్నారు.

ఏయూ తెలుగు విభాగంలో పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సాహిత్య సమాలోచన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగం నిర్వహణలో పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 70 వ జయంతిని పురస్కరించుకొని సాహిత్య సమాలోచన నిర్వహించారు.ఈ సమాలోచనకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఏ బాలమోహన్ దాస్ హాజయ్యారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు విభాగ పూర్వ విద్యార్థి యైన ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పై సాహిత్య సమాలోచన జరపటం సముచితంగా ఉందన్నారు.వారు బోధన పరిశోధన సాహితీ రంగాలలో నిష్ణాతులని అటువంటి విద్యార్థులుండే గురువుల జీవితం ధన్యమౌతుందన్నారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డు అందుకున్నారంటే ఆయన స్పష్టమైన సృజనశీల సాహిత్యమే కారణమన్నారు.సమాజం పట్ల అవగాహనతో

పాటు భాషపట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో విశిష్టమైనదని అందుకే రెండింటిని మేళవించి అద్భుతాలు సృష్టించారన్నారు.వారు వ్రాసిన పంచ నవలలో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలను కూలంకషంగా చర్చిస్తూనే పురాణ పాత్రల ద్వారా ఆధునిక యువత ఎలా మసులుకోవాలో తెలియజేసారన్నారు. తమన్ను నవలలో దేశ భక్తిని వెల్లడిచేస్తూనే సమాజంలో మృగ్య మైపోతున్న మానవీయవిలువలగూర్చి ప్రబోధించారని, యయాతి చరిత్ర నవల ద్వారా అమితమైన కోరికలగలవ్యక్తి నైతిక విలువలు కోల్పోతాడు కాబట్టి ఇంద్రియ నిగ్రహాన్ని పెంపొందించుకోవాలనే అవశ్యకతతో రాయబడిందన్నారు. కెరటాల నవలద్వారా కుట్రలు, ఆర్థిక అసమానతలను జయించాలంటే ప్రజలు సంఘటితంగా సమస్యపై పోరాడాలని, పోరాడే సమయంలో ఆటుపోట్లు ఎదురైనా అంతిమ విజయం న్యాయం వైపే ఉంటుందని అప్పుడే సమాజ సంస్కరణ సాధ్యమౌతుందనే సందేశంతో ఈ నవల కొనసాగిందన్నారు. సత్యభామ నవల లో స్త్రీలు రొంద ర్యంతో పాటు ధైర్యసాహసాలేపేతం కలిగిన శక్తిగా మారాలన్న సందేశం ఇమిడి ఉందన్నారు. ద్రౌపది నవల ఎన్నో విమర్శలు ఎదుర్కొని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిందన్నారు. రచయితకు విమర్శనాత్మక శైలి ఉంటే సృజనశీలమైన సాహిత్యం సృష్టించబడుతుందని అది యార్లగడ్డ ప్రతి నవలలో కన్పిస్తుందన్నారు.వారు తెలుగు,హిందీ రెండూ భాషలలో మంచి రచనలు చేయటంతో పాటు అనువాదంలో అజరామంగా నిలిచి సాహిత్యచరిత్రలో సవ్యసాచిగా నిలిచారన్నారు.

ప్రధాన వక్తలుగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రచనలు-సమకాలీనత అనే అంశంపై,డా వి మధుసూదనరావు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నవలలు-విశ్లేషణ అనే అంశంపై ,డా కళ్ళేపల్లి ఉదయ్ కిరణ్ అనువాదకులుగా ఆచార్య యార్లగడ్డ అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు ఆచార్య జి యోహాన్ బాబు, ఆచార్య బూసి వెంకటస్వామి, డా పెండ్యాల లావణ్య ,డా ఏ వెంకటేశ్వర్లు, పరిశోధక విద్యార్థులు కుశరాజు, గోవిందరావు, స్వామి, బాల్జి, సందీప్ కుమార్ మరియు స్నాతకోత్తర విద్యార్థులు పాల్గొన్నారు.

బుకర్ ప్రైజ్ అందుకున్న తొలి భారతీయ మహిళ అరుంధతీ రాయ్ పుట్టినరోజు (నవంబర్ 24)

సుజాన్నా అరుంధతీ రాయ్. అరుంధతీ రాయ్‌గా ప్రసిద్ధి చెందిన భారతీయ రచయిత్రి, ఉద్యమకారిణి. ఈమెకు 1997లో తన రచన ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్ కు బుకర్ ప్రైజు, 2002 లో లన్సాస్ సాంస్కృతిక స్వేచ్ఛ బహుమతి ప్రదానం చేయబడింది. బుకర్ ప్రైజు పొందిన మొట్టమొదటి భారతీయురాలిగా చరిత్రకెక్కారు.

ఈమె మేఘాలయలోని షిల్లాంగ్లో 1961 నవంబరు 24న జన్మించింది. ఈమె తండ్రి బెంగాలీ, తల్లి సిరియన్ క్రిస్టియన్. ఈమె తన బాల్యం కేరళలో గడిపారు. ఉన్నతవిద్య ఢిల్లీలో చేసారు. అక్కడే తన మొదటి భర్త గెరార్డ్ డాకున్హాను కలిశారు.

రాయ్ తన రెండవ భర్త, సినీ నిర్మాత ప్రదీప్ కిషన్‌ను 1984లో కలిసారు, ఇతను నిర్మించిన

అవార్డు పొందిన చిత్రం "మస్సీ సాహిబ్".

ఈమె నవల "ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్" వల్ల తన ఆర్థిక స్థితి మెరుగు పడింది. ఆ తరువాత ఢిల్లీలోని పైవ్‌స్టార్ హొటల్స్ లో 'ఎరోటిక్స్ క్లాసెస్' నడుపుతూ ఢిల్లీలోనే జీవిస్తున్నారు. ఈమె సమీప బంధువు ప్రణ్ణాయ్ రాయ్ ప్రసిద్ధ టీవీ యాంకర్, NDTV లో ప్రధాన పాత్రధారిగా పనిచేస్తున్నారు. సర్దార్ సరోవర్ డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, "నర్మదా బచావో" ఆందోళనను సమర్థిస్తూ ఈమె రాసిన "ది గ్రేటర్ కామన్ గుడ్" రచన వివాదాస్పదంగా మారినది.

బుకర్ ప్రైజు 1997లో తన నవల ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్ కు లభించింది.

లన్సాస్ ఫౌండేషన్ సాంస్కృతిక అవార్డు, తన రచన "ప్రపంచంలోని బలశాలి ప్రభుత్వాలు , కార్పొరేషన్‌ల వల్ల దౌర్జాన్యాలు పొందిన సామాజిక సంఘాలు" కొరకు 2002లో లభించింది.

సిడ్నీ శాంతి బహుమతి మే 2004 లో లభించింది.

సాహిత్య అకాడెమీ అవార్డు 2006 లో, తన రచన వ్యాసాలు ద ఆల్‌జిబ్రా ఆఫ్ ఇన్‌ఫినైట్ నకు లభించింది. కానీ భారత ప్రభుత్వం అమెరికా అడుగుజాడలలో నడుస్తూంది అని ఈ అవార్డు స్వీకరించడానికి నిరాకరించింది. గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్, ద కాస్ట్ ఆఫ్ లివింగ్, ద ఆల్‌జిబ్రా ఆఫ్ ఇన్‌ఫినైట్ జస్టిస్, "ది గ్రేటర్ కామన్ గుడ్" మొదలగునవి ఈమె సుప్రసిద్ధ రచనలు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108

సామాజిక కుల గణన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ నెల 27 నుంచి చేపట్టబోయే కుల గణన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఆ దిశగా వాలంటీర్లను అప్రమత్తం చేయాలని జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాథన్ వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. సర్వే మొత్తం వాలంటీర్ యాప్లైన్ జరుగుతుందని అత్యంత ఖచ్చితమైన వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ సేకరించే వివరాల ఆధారంగానే భవిష్యత్తులో పాలసీ విధానాలు ఉంటాయని, కావున జాగురూకత వహించాలని చెప్పారు. సామాజిక కుల గణనపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సంబంధిత మాస్టర్ ట్రైనర్ల శిక్షణ సదస్సులో జాయింట్ కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు. 27వ తారీఖు ఉదయం 5.00 గంటలకు సర్వే ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

సర్వే ప్రారంభం నాటికి వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేసేయాలని ఆదేశించారు. ఎక్కడైనా వాలంటీర్లు లేనట్లయితే సమీప వాలంటీర్కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. వాలంటీర్ సిఎఫ్ఎంఎస్ ఐడీ ద్వారా మాత్రమే లాగిన్ అవ్వాల్సి ఉంటుందని వివరించారు. కుటుంబ వివరాలు సేకరించిన తర్వాత సంబంధిత కుటుంబ సభ్యులు, వాలంటీర్ తప్పకుండా ఈ-శేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కులం, ఉప కులానికి సంబంధించిన ఆధారాల కోసం ఎవరినీ డిమాండ్ చేయరాదని జేసీ పేర్కొన్నారు. ప్రతి ఒక కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవటమే ప్రధానంగా సర్వే జరుగుతుందని, సంబంధిత వివరాలను అత్యంత ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈలోగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో శిక్షణ శిబిరాలు నిర్వహించి సర్వే నిర్వహించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. సర్వే సజావుగా జరిగేలా, సందేహాలను నివృత్తి చేసేలా జిల్లా, జోనల్, మండల స్థాయిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత సర్వేలో సేకరించే వివరాల ఆధారంగా భవిష్యత్తులో ఎలాంటి భూపీకరణ పత్రాలు జారీ చేసే అవకాశం ఉండదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని జేసీ నొక్కి చెప్పారు.

శిక్షణ సదస్సులో అర్బన్ హౌస్సెస్ సాహెబ్, సీపీవో శ్రీనివాసరావు, సర్వే నోడల్ అధికారి ఊర్మిళా దేవి, సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, ఎస్సీ, బ్రైబల్ వెల్ఫేర్ విభాగాల అధికారులు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

26నే రామనారాయణంలో కార్తీకదీపోత్సవం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈనెల 26వ తేదీన కార్తికదీపోత్సవం నిర్వహించనున్నట్లు ఎన్సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం సీతారామయ్య తెలిపారు. గురువారం ఉదయం రామనారాయణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా కార్తిక దీపోత్సవం ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 26వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ధనస్సు ఆకారంలో 1,116 మంది మహిళా భక్తులతో కార్తికదీపోత్సవం నిర్వహిస్తామని అన్నారు . ఆ రోజు సాయంత్రం 5 గంటలకు ముందుగా కార్తిక దామోదర స్వామి ఆరాధన ప్రారంభించి, తదనంతరం సామూహికంగా కార్తిక దీపోత్సవం జరుగుతుందని అన్నారు. మిగిలిన భక్తులంతా తిలకించవచ్చని పేర్కొన్నారు .ఉచితంగా పాసులు కావలసినవారు ఎన్సిఎస్ మల్టీప్లెక్స్, ఎన్సిఎస్ థియేటర్, టిటిడి కళ్యాణమండపంలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలోను, రామనారాయణ ప్రాంగణంలోను సంప్రదించాలని లేదంటే 7013667600, 9347017144, 9437367788 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు చాణక్య, శ్రీనివాసరాజు, ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

50 రోజులపాటు శ్రీ కనకదుర్గమ్మ చండీయాగ మహోత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు, ఈనెల 22 నుంచి వచ్చే జనవరి 4వ తేదీ వరకు 50రోజులు పాటు జరుగుతాయని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీరామ్, మద్దాల శ్రీను తెలియజేశారు. గురువారం మెయిన్ రోడ్డు నుండి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో అమ్మవారిని ఊరేగింపు తీసుకొచ్చి అమ్మవారి నిలువుపుడల మహోత్సవం ఘనంగా జరిగింది. అమ్మవారికి కుంకుమ పూజలు, అమ్మవారి ఊంజల్ సేవ, 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం, శ్రీ లక్ష్మీదేవి పూజ, అమ్మవారి కలశాలతో ఊరేగింపు, అగ్నిగుండం, దీపారాధన, మహంకాళి హారతి, శ్రీ దుర్గా హారతి పూజ, ద్వారకాదీశ శ్రీకృష్ణుడికి పుష్పాంజలి సేవ, మహా నైవేద్యం, తోడు పెద్దు సేవ, కార్యక్రమాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే. సుబ్బు, కే వెంకట, బీ వర, వి. మహేష్, ఎం. గోపి, బి. అది, ఎం. సుబ్బు, ఏ. యుగంధర్, కే. సాంబ, బి. గంగాధర్, డి. కుమార్, కే. శంకర్రావు, ఎం. నగేష్, శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

దాకమర్రి శ్రీలక్ష్మి వల్లభ నారాయణ స్వామి ఆలయానికి విరాళం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దాకమర్రి గ్రామంలోని శ్రీలక్ష్మీవల్లభ నారాయణస్వామి పురాతన ఆలయం ఉంది. ఈ ఆలయం కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడింది. ఈ ఆలయానికి సంకురు భక్త ప్రకాష్ ధర్మకర్తగా ఉన్నారు. స్వామివారికి ప్రతిరోజు సంకురుభక్త ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అలాగే ప్రతిరోజు భక్తులు అందరికీ ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్నం భిక్ష మరియు రాత్రిపూట అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తగరపువలసలో బంగ్లామెట్ట సమీపంలో 26వసారి పీఠం పెట్టినటు వంటి కుమిలి నూరిబాబు (గురు స్వామి) తన పీఠం తరపున 5000 రూపాయలు విరాళం ఇచ్చారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

పదకొండవరోజు పారాయణము
ఏకవింశాధ్యాయము
యుద్ధ వర్ణనము

అత్రి ఉవాచ: అగస్త్యా- సాధారణమైన దొమ్మిగా కొట్లాటగా ప్రారంభమై, మరి, ఆ సమరమొక మహా యుద్ధముగా పరిణమించినది. అస్త్రశస్త్రాలతో, పదునైన బాణాలతో, వాడి వాడి గుదియలతో ఇనుపకట్ల తాడికర్రలతో, ఖడ్గ, పట్టిన, ముసల, శూల, భల్లాతక, తోమర, కుంభ, కుంభాద్యాయుధాలతో ఘోరముగా యుద్ధము చేశారు. ఆ సంకుల సమరములో కాంభోజరాజు మూడు పందల బాణాలను ప్రయోగించి, పురంజయుని గొడుగునూ, జెండానూ, రథాన్నీ కూలగొట్టాడు. అనంతరం ఇంకొక అయిదు బాణాలతో గుర్రాలను కూల్చివేశాడు. మరి కొన్ని బాణాలతో పురంజయుని గాయపరిచాడు. అందుకు కోపించిన పురంజయుడు బ్రహ్మాస్త్ర మంత్రముతో అభిమంత్రించిన పదునైన పది బాణాలను, కాంభోజ రాజుపై వేశాడు. ఆ బాణాలు కాంభోజుని కవచాన్ని చీల్చి, గుండెలో దిగబడ్డాయి. రక్తం ధారాపాతంగా కారుతుండగా తన వక్షంలో గ్రుచ్చుకొన్న బాణాలను పెరికి తీసి ఆ కాంభోజ మహారాజు 'ఓ పురంజయా! నేను పరుల సొమ్ముకు ఆశపడే వాడిని కాను. నీవు పంపిన బాణాల్ని నీకు త్రిప్పి పంపుతున్నాను తీసుకో' అంటూ వానినే తన వింట సంధించి, పురంజయుని మీదకు ప్రయోగించాడు.

ఆ బాణాలు పురంజయుని సారథిని చంపివేశాయి. ధనుస్సును ముక్కలు చేశాయి. పురంజయుని మరింత గాయపరిచాయి. అంతటితో మండిపడిన అయోధ్యాధిపతి - ఇరవై రెక్కల బాణాలను వింట సంధించి వాటిని ఆకర్ణాంతము లాగి కాంభోజునిపై వదిలాడు. ఆ ఇరవై బాణాలూ ఏకకాలములో అతగాడి గుండెలలో నుండి - వీపు గుండా దూసుకు పోవడంతో కాంభోజరాజు మూర్ఛిల్లాడు. దానితో యుద్ధము మరింత భయంకరమైనది. తెగిన తొండాలతో ఏనుగులు, నరకబడిన తలలతో గుర్రాలూ, విరగిపడిన రథాలూ, స్వేచ్ఛగా దొర్లుతున్న రథచక్రాలు, తలలూ-మొండేలూ వేరుగాబడి ఎదం ఎదంగా పడి గిలగిలా తన్నుకుంటున్న కాల్బంటుల కళేబరాల్తో కదనరంగమంతా కంటగింపుగా తయారైంది. మృత వీరుల రక్తమక్కడ వాగులు కట్టి ప్రవహించసాగింది. ఆటువంటి ఆ భీషణ భీభత్స సంగ్రామములో అధర్మి యైన పురంజయుని బలం క్రమక్రమంగా క్షీణించి పోయింది. కురుబాది వీరుల విజృంభణము తట్టుకోలేక ఆ సాయంకాలానికి సమర భూమిని వదిలి, పట్టణంలోనికి పారిపోయాడు. అంతఃపురము చేరి - ఆనాటి శత్రువుల విజయానికి పడి పడి దుఃఖిస్తున్న పురంజయుని చూసి సుశీలుడు' అనే పురోహితుడు 'మహారాజా! శత్రువైన ఆ వీర సేనుని గెలవాలనే కోరిక గనుక బలవత్తరంగా వుంటే ఈ క్షణమే భక్తిప్రపత్తులతో విష్ణువును సేవించడమొక్కటే మార్గము రాజా! ఇది కార్తికపూర్ణిమ, కృత్తికా నక్షత్రయుతుడై - చంద్రుడు షోడశ కళాశోభాయమానముగా వుండే ఈ వేళ ఈ బుతువులో లభించే పూలను సేకరించి, హరి ముందు మోకరించి పూజించు విష్ణుసన్నిధిలో దీపాలను వెలిగించు. ఆయన ముందర, గోవింద నారాయణా ఇత్యాది నామాలతో మేళతాళాలతో ఎలుగెత్తి పాడు ఆ పాటలతో పరవశుడవై హరి ముందు నర్తించు. అలా చేసినట్లయితే ఆ విష్ణుమూర్తి అనుగ్రహము వల్ల నీకు మహావీరుడైన కుమారుడు కలుగుతాడు. కార్తిక మాసములో తనను ఆరాధించే భక్తుల రక్షణార్థం వేయి అంచులతో శత్రు భయంకరమైన తన సుదర్శన చక్రాన్ని సహాయంగా పంపుతాడు.

ఈ కార్తిక పుణ్యమహిమను చెప్పడం ఎవరి వల్లా అయ్యేపని కాదు. భూపతీ! ఈనాటి నీ ఓటమికి కారణం సైన్యబలం లేకపోవడం గాని, నీకు శరీర బలం లేకపోవడం గాని కానే కాదు సుమా! మితిమీరిన అధర్మవర్తనం వలన నీ ధర్మఫలం తద్వారా దైవబలం తగ్గిపోవడమే నీ పరాజయానికి కారణం. కాబట్టి పురంజయా! శోకాన్ని వదలి భక్తితో శ్రీహరిని సేవించు. కలతమాని కార్తిక వ్రతాన్ని ఆచరించు. ఈ కార్తిక వ్రతం వలన ఆయురారోగ్యైశ్వర్య సుఖసంపత్ సౌభాగ్య సంతానాలు సంఘటిల్లి తీరుతాయి. నా మాటలను విశ్వసించు.

ఏకవింశోధ్యాయ సమాప్తః (ఇరువది ఒకటవ అధ్యాయము)

ద్వావింశాధ్యాయము

రెండవనాటి యుద్ధము- పురంజయుని విజయము:

అత్రిమహర్షి ఇంకా ఇలా చెప్పసాగాడు: అగస్త్యా! ఆ విధంగా సుశీలుడు చేసిన బోధతో- పురంజయుడు తక్షణమే విష్ణాలయానికి వెళ్లి, వివిధ ఫలపుష్ప పల్లవ దళాదిగా విష్ణువును పాడశోపచారాలతోనూ పూజించి ప్రదక్షిణ నమస్కారాలర్పించి- మేళతాళాలతో ఆయనను కీర్తించి, పారవశ్యంతో నర్తించాడు. అంతే కాదు. బంగారంతో విష్ణు ప్రతిమను చేయించి దానికి కూడా పూజలు చేశాడు. దీపమాలికలు వెలిగించి అర్పించాడు. ఆ రాత్రంతా అలా విష్ణు సేవలో విలీనుడైన పురంజయుడు- మరునటి రోజు ఉదయమే శేష సైన్య సమేతుడై పునః యుద్ధరంగాన్ని చేరాడు. నగర సరిహద్దులను దాటుతూనే శత్రువులను సమరానికి ఆహ్వానిస్తూ భీషణమైన ధనుష్టంకారాన్ని చేశాడు. ఈ శంకారం చెవినబడిన కాంభోజ కురుబాది బలాలు పురంజయుడిని ఎదుర్కొన్నాయి. వజ్రాల వంటి కత్తులతోనూ, పిడుగుల వంటి బాణాలతోనూ, అమిత వేగవంతాలూ అకాశానికీ సైతం ఎగరగలిగినవీ అయిన గుర్రాలతోనూ, ఐరావతాల వంటి ఏనుగులతోనూ అన్యోన్య జయకాంక్షా తత్పరులై ప్రాణాలకు తెగించి పోరాడే కాల్బాలతోనూ క్రమక్రమంగా యుద్ధం దుర్నిరీక్ష్యమానంగా పరిణమించసాగింది.

గత రాత్రి పురంజయుడు చేసిన పూజలకు సంతుష్టుడైన గరుగగమనుడు - అతనికి దైవబలాన్ని తోడు చేయడం వలన ఆనాటి యుద్ధంలో శత్రురాజుల శక్తులన్నీ ఉడిగిపోయాయి. కాంభోజుల గుర్రాలు, కురుబాదుల ఏనుగులు, వివిధరాజుల రథబలాలూ, వైరి కూటం యొక్క పదాతి బలాలు దైవకృపాప్రాప్తుడైన పురంజయుని ముందు చిత్తు చిత్తుగా ఓడిపోయాయి. పురంజయుడి పరాక్రమానికి గుండెలవిసిపోయిన పగవారందరూ - ప్రాణభీతితో రణరంగాన్ని వదలి తమ తమ రాజ్యాలకు పరుగులు తీశారు. అంతటితో - విష్ణునుగ్రహం వలన విజయాన్ని పొందినవాడై పురంజయుడు - అయోధ్యా ప్రవేశం చేశాడు. విష్ణువు అనుకూలుడైతే శత్రువు మిత్రుపడవుతాడు. విష్ణువు ప్రతికూలుడైతే మిత్రుడే శత్రువవుతాడు. దేనికైనా దైవబలమే ప్రధానం. ఆ దైవబలానికి ధర్మాచరణమే అత్యంత ముఖ్యం. అటు వంటి ధర్మాచరణలో ప్రప్రథమైన కార్తిక వ్రత ధర్మానుష్ఠానంతో ఎవరైతే శ్రీహరిని సేవిస్తారో వారి సమస్త దుఃఖాలూ కూడా చిటికెల మీదనే చిమిడిపోతాయి. అగస్త్యా! విష్ణుభక్తి సిద్ధించడమే కష్టతరం. అందునా కార్తిక వ్రతాచరణశక్తీ - శక్తీ కలగడం ఇంకా కష్టతరం. కలియుగంలో ఎవరైతే కార్తిక వ్రతమూ, శ్రీహరి సేవా వదలకుండా చేస్తారో వాళ్లు శూద్రులైనా సరే వైష్ణవోత్తములుగా పరిగణింపబడతారు. వేదవిధులైన బ్రాహ్మణులైనప్పటికీ కూడా ఈ హరి సేవా, కార్తిక వ్రతాచరణలు లేని వాళ్లు కర్మచండాలులేనని గుర్తించు. ఇక వేదవేత్తలూ, హరిభక్తుడై, కార్తిక వ్రతనిష్ఠుడైన, వాని యందు సాక్షాత్తూ ఆ విష్ణువు నివసిస్తాడని చెప్పబడుతోంది. ఏ జాతివాళ్లయినా సరే ఈ సంసార సాగరాన్నుంచి బైటపడి ఉత్తమగతులల్ని పొందాలనే కోరికతో విష్ణువుని అర్చించినట్లయితే తక్షణమే వాళ్లు తరించుకుపోయినట్లుగా భావించు. అగస్త్యా! స్వతంత్రుడు గానీ, పరతంత్రుడు గానీ హరి పూజాసక్తుడై వుంటేనే ముక్తి. భక్తులకా శ్రీహరీ, విష్ణువుకీ భక్తులూ అన్యోన్యానురాగబద్ధులై వుంటారు. భక్తులకు ఇహపరాలు రెండింటినీ అనుగ్రహించి, రక్షించగలిగిన ఏకైక దైవం ఆ వాసుదేవుడే. విశ్వమంతటా నిండివున్న ఆ విష్ణువునందు భక్తి ప్రపత్తులున్న వారికి మాత్రమే కార్తిక వ్రతాచరణ చేజక్కుతుంది. కాబట్టి, వేదసమ్మతమూ, సకలశాస్త్రసారము, గోప్యమూ, సర్వప్రతోత్తమోత్తమమూ అయినా ఈ కార్తికవ్రతాన్ని ఆచరించినా, కనీసం కార్తిక మహాత్మ్యాన్ని మనస్సూత్రిగా విన్నా కూడా వాళ్ల విగత పాపులై అంత్యంలో వైకుంఠం చేరుకుంటారు. మహత్త్వపూర్ణమైన ఈ ఇరవై రెండవ అధ్యాయాన్ని త్రాద్ధకాలంలో పఠించడం వలన ఏతృదేవతలు కల్యాంత తృప్తిని పొందుతారు సుమా!

త్రయోవింశాధ్యాయము
పురంజయుని మోక్షము

"హే అత్రి మునీంద్రా! విష్ణుకృప వలన విజయుడైన పురంజయుడు ఆ తరువాత ఏమి చేశాడో వివరించు' అని అగస్త్యుడు కోరడంతో అత్రి ఇలా చెప్పసాగాడు. భగవత్కృప వలన భండన భూమిలో విజయలక్ష్మి వరించిన పురంజయుడు, అమరావతిలో ఇంద్రునివలె, తన అయోధ్యలో అత్యంత వైభవంతో ప్రకాశించాడు. గతంలోని దుష్ప్రభావాలను విసర్జించి సత్యశౌచపాలనం, నిత్యధర్మాచరణం, దానశీలత, యజ్ఞ యాగాది నిర్వహణలూ ఇత్యాదులు చేస్తూ ప్రతిపర్వ ప్రయుక్త కార్తిక వ్రతాచరణం వలన విగత కల్మషుడై, విశుద్ధుడై, అరిషడ్వర్గాన్నీ జయించి పరమ వైష్ణవుడై మనసాగేడు. అంతేగాదు నిరంతరమూ కూడా శ్రీహరి పూజాప్రియుడై - ఏ దేశాలలో, ఏఏ క్షేత్రాలలో తీర్థాలలో విష్ణువును ఏఏ విధాలుగా పూజించడం వలన తన జన్మ తరిస్తుందా - అనే తపనతో వుండేవాడు. అంతగా హరిసేవా సంవిధాన సంతృప్తుడైన కారణంగా ఒకనాడు ఆకాశవాణి "పురంజయా! కావేరీతీరంలో శ్రీరంగ క్షేత్రం వుంది. శ్రీరంగనాథుడనే పేర అక్కడ వెలసి వున్న విష్ణువును కార్తిక మాసంలో అర్చించి - జనన మరణాల నుంచి కడతేరుమని ప్రబోధించడంతో రాజ్యపాలనను పుత్రులకు అప్పగించి - తగినంత చతురంగ బలయుక్తుడై అనేక తీర్థక్షేత్రాలను దర్శిస్తూ అక్కడక్కడ యోగ్యవిధిగా శ్రీహరినే అర్చిస్తూ కావేరీ మధ్యంగతమైన భూలోక వైకుంఠమైన శ్రీరంగాన్ని చేరి, కార్తిక మాసమంతా కావేరినదిలో స్నానాదులనీ, శ్రీరంగలో రంగనాథ సేవలనూ చేస్తూ ప్రతిక్షణమూ కూడా 'కృష్ణా! గోవిందా! వాసుదేవా! శ్రీరంగనాథా!' అని హరినే స్మరిస్తూ జపదానాది విద్యుక్త ధర్మాన్నింటినీ నిర్వర్తించి కార్తికమాస వ్రతం పూర్తి చేసుకుని పునః అయోధ్యను చేరుకున్నాడు. అనంతరం ధర్మకామం వలన సత్పుత్రపౌత్రాదులు పొంది, కొన్నాళ్లు సర్వభోగ వివర్జితుడై, భార్యాసమేతంగా వానప్రస్థమును స్వీకరించి కార్తిక వ్రతాచరణ - విష్ణు సేవలలోనే లీనమై తత్పుణ్యావశాన అంత్యంలో వైకుంఠాన్ని చేరుకున్నాడు.

ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గ కార్తిక మహాత్మ్యే
ఏకవింశాద్వావింశాధ్యాయౌ
(ఇరువది ఒకటి, ఇరువది రెండు ఇరువది మూడు అధ్యాయములు)
పదకొండవ (ఏకాదశ దిన) నాటి పారాయణము సమాప్తము

సత్యసాయి ఆశీస్సులు అందరికీ ఉండాలి : దాడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్క్ సెంటర్ వద్దనున్న శ్రీ సత్యసాయి బాబా మందిరంలో గురువారం సత్యసాయి 98వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రత్నాకర్ సత్యసాయిబాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇక్కడ భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ రత్నాకర్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి సత్యసాయి మందిరానికి ఏపీలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రతీఏటా ఇక్కడ నుంచి సత్యసాయి బాబాను దర్శించుకొనేందుకు సుమారు 500 మంది భక్తులు వెళ్లేవారన్నారు. అలాగే ఇక్కడ ప్రతీఏటా బాబావారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది 98వ జయంతిని పురస్కరించుకొని 8 రోజులపాటు సేవా సమితి సభ్యులు శాంతి నెలకొల్పడమే ధ్యేయంగా నిత్యం పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహణతోపాటు సత్యసాయి బాబా జయంతి రోజున భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించడం అభినందనీయమని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ల సాయి, యల్లపు మాధవరావు, సాయిరాం, కొణతాల మహేశ్వరరావు నాయుడు, కోటి నాయుడు, దాడి సూరిబాబు, వేగి జగన్నాథరావు, కొణతాల సూర్యారావు, ఎం.గౌతమ్, బాలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మన్యం (పార్వతీపురం) లో మెహెరుని సహవాస్

మన్యం లో మెహెరుని ఆగమనము మా మన్యం వాసుల అదృష్టం. మొదటగా జి. రాజేశ్వరరావు ద్వారా మన్యంలోకి మొదటిసారిగా అడుగుపెట్టారు.

ఆ ప్రాంత ప్రజలు అదృష్టవంతులు. మెహెర్‌బాబాని చునిన వ్యక్తులని నాయుడు, మెహెర్ కమల్ మా ప్రాంతానికి తీసుకొని గత 5 వసంతలు నుండి రావడం మా అదృష్టం (ప్రభావతి భాస్కర్ పాటిల్, సంజయ్ కాంబ్లే, గీతరం తివారి, మాధవ్ కాంబ్లే) ప్రస్తుతం ఈ కార్యక్రమని (19-11-2023 ఆదివారం-సాయంత్రం- 4:00) ప్రేమ్ ఖిల్సాని, గిరిజ ఖిల్సాని కుమారుడు వినోద్ ఖిల్సాని, రాజు తక్రి, మెహెర్ బుజ్జి సురేష్, మెహెరాబాద్ నుండి వచ్చారు.

ఈ కార్యక్రమంలో మెహెర్ ప్రభు బ్యాండ్ - కాన్పూర్ మరియు గిరిజనులు వారి సంప్రదాయం వాయిద్యాలతో దింపా నృత్యంలతో స్వాగతం పలికారు. మెహెర్ ప్రభు పల్లకీ ఊరేగింపులో డుమ్మంగి ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ కేంద్రాలు ఆంధ్ర, తెలంగాణ, బెంగళూరు, ఒరిస్సా ప్రేమికులు సహవాస్ కార్యక్రమలలో పాల్గొన్నారు. వినోద్ ప్రేమ్ ఖిల్సాని - మెహెరాబాద్ కుటుంబంతో ఉన్న మెహెర్‌ప్రభుతో అనుభవాలను ప్రసంగం లో పంచుకున్నారు వినోద్ ప్రేమ్ ఖిల్సాని మాటలలో ఒక సంఘటనలో గిరిజ ఖిల్సాని (అమ్మ గారు) దేవుడికి ఉత్తరము రాసి పోస్ట్ చేశారు. తరువాత మెహెర్‌బాబాని 1964లో గురుప్రసాద్‌లో మొదటి సారిగా దర్శనం చేసుకున్నపుడు ప్రియతమ తండ్రి తను రాసిన ఉత్తరము గురించి ప్రకస్తవించారు. మెహెర్‌బాబా పాటలపై నాట్యాలు మరియు ఎన్నో అధ్యాత్మిక కార్యక్రమలు మెహెర్ బాబా కదలికలతో చలనచిత్రం వేశారు.

ఏయూ ప్రగతి పట్ల పాఠశాల చిన్నారుల హర్షం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి పట్ల పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. సామాజిక మాధ్యమాలు, వార్తాపత్రికల్లో ఏయూ నాక్‌లో అత్యుత్కృష్ట స్థానం సాధించిన విషయం తెలుసుకున్న కిడ్స్ క్రియేట్ పాఠశాల చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏయూలో పలు చారిత్రక భవనాలు, హాస్టల్స్ చిత్రాలతో చిన్నారులు స్వయంగా తీర్చిదిద్దిన ప్రత్యేక పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి బహూకరించారు. విశాఖకు తలమానికంగా నిలుస్తున్న ఏయూను అభివృద్ధి చేస్తున్న విధానం పట్ల పాఠశాల అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. వీసీ ప్రసాద రెడ్డిని ఈ సందర్భంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు మీనా, రజియా సుల్తానా, పాఠశాల ఇన్‌చార్జ్ మోదాంబిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో వైకాపా ప్రభుత్వం అమ్ముతున్న కల్తీ మద్యంపై సీబీఐ విచారణ జరిపించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్ముతున్న వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై మద్యం కుంభకోణం అంటూ కేసుల పెట్టడం హాస్యాస్పదంగా ఉందని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి నియోజక వర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. న్యాయస్థానాల పట్ల ఆగౌరవంగా మాట్లాడిన ఏ పి జి సుధాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఏపిజి సుధాకర్ రెడ్డి వైకాపా కార్యకర్తలుగా మాట్లాడుతున్నారు అని ఆరోపించారు. చంద్రబాబు నాయుడికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్ర బాబు నాయుడు పై తప్పుడు కేసులకు సహకరించిన అధికారులు జైలుకి వెళ్ళడం ఖాయం అని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం కమిటీ సిఫార్సులలో ఎటువంటి వివక్షత లేదని కాగ్ నివేదించిందని, కానీ అక్రమాలు జరిగాయని వైకాపా ప్రభుత్వం చంద్రబాబు పై తప్పుడు అభియోగాలు మోపిందని ఆరోపించారు. మద్యం ప్రివిలేజ్ కమిటీ దస్త్రాలు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకే వెళ్లలేదని రికార్డులు తెలుపుతున్నాయి అని అన్నారు. తమపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా భయపడమని సవాల్ విసిరారు. త్వరలోనే అన్ని కేసుల నుండీ చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, పోలారపు త్రినాథ్, భీమరశెట్టి శ్రీనివాసరావు, మళ్ల లోవ కృష్ణా, దాడి జగన్, పిట్లా రాజు, దొడ్డి రాము, మోయ్యా నూకరాజు, భాను చంద్ర అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాదశి పర్వదినాన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్న ఎం.వి.ఆర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కార్తీక మాసం ఏకాదశి పర్వదిన సందర్భంగా గురువారం ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల గార్మెంట్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్), ఆయన తనయుడు ముత్యాల సతీష్ పలు ఆలయాలను దర్శించి, ధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముందుగా విజయరామరాజు పేటలో శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని అక్కడనుండి బాలగణపతి, కాశి విశ్వేశ్వరుని ఆలయ దర్శనం చేసుకున్నారు. నిర్వహకులు ఆళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తండ్రి, తనయులను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి జ్ఞాపికలు అందించారు. సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ ఆలయానికి ఒక భవన నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని నేడు మనసున్న మనిషి ఎం వి ఆర్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చి ఈ నిర్మాణానికి సహకరించారని వారిని ఆ కాశీ విశ్వేశ్వరుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని కోరారు. అనంతరం ఎం వి ఆర్, సతీష్‌లు వెంకన్నపాలెంలో వెంకటేశ్వర స్వామి 14వ వార్షికోత్సవంలో పాల్గొని అక్కడ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. గ్రామస్తులు మహిళలు వారిని గజమాలతో సత్కరించి అడుగడుగునా పూల వర్షం కురిపించారు.

అనంతరం వెంకన్నపాలెంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం దర్శించుకొని బాబాకు పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

ఎస్‌బీఐ పీవో ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల-వెబ్‌సైట్ మెయిన్స్ హాల్ టికెట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 23: దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖల్లో ప్రొబేషనరీ ఆఫీసర్ల నియమకాలకు సంబంధించి కంప్యూటర్ ఆధారిత ప్రిలిమ్స్ రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాలను తాజాగా ఎస్‌బీఐ విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు పొందుపరిచి ఫలితాలు తెలుసుకోవచ్చు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు మెయిన్స్ పరీక్ష రాయడానికి అర్హులు. డిసెంబర్ 5న మెయిన్స్ జరగనుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 2,000 పీవో పోస్టులను భర్తీ చేయనున్నారు.

కాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భర్తీ చేయనున్న పీవో పోస్టులను ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, మెయిన్ ఎగ్జామినేషన్, సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారనే సంగతి తెలసిందే. అన్ని స్టేజులు దాటి ఎంపికైన అభ్యర్థులు దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్‌బీఐ బ్రాంచుల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎంపికైన వారికి ప్రతి నెలా రూ.41,960 జీతంగా చెల్లిస్తారు.

నీట్ యూజీ పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరణ చేసిన NMC

నీట్ యూజీ పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరిస్తూ జాతీయ వైద్య మండలి ప్రకటన వెలువరించింది. ఫిజిక్స్, కెమిస్ట్రి, బయాలజీ లేదా బయో టెక్నాలజీతో పాటు అదనపు సబ్జెక్టుగా ఇంగ్లిషును కూడా చేర్చింది. అలాగే 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే నీట్-యూజీ పరీక్షకు అర్హులవుతారని జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈ మేరకు పేర్కొంది. గతంలో దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులకు కూడా ఈ నిర్ణయం వర్తిస్తుందని తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా 11, 12 తరగతుల్లో రెండేళ్ల ఇంగ్లిషుతో పాటు ఫిజిక్స్, కెమిస్ట్రి, బయాలజీ సబ్జెక్టులను క్రమం తప్పకుండా అధ్యయనం చేసి ఉండాలని ఎన్ఎంసీ పరిధిలోని అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు నోటీసులో పేర్కొంది.

నీట్-యూజీ సిలబస్ తగ్గింపు

నీట్-యూజీలో సిలబస్‌ను తగ్గిస్తున్నట్లు జాతీయ పరీక్ష మండలి (ఎన్‌టీఏ) స్పష్టం చేసింది. సీబీఎస్ఈ పాఠ్యాంశాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా నీట్-యూజీ పరీక్ష లోనూ సిలబస్‌ను హేతుబద్ధీకరించినట్లు వెల్లడించింది. వచ్చే ఏడాది మే 5న జేరేదన నిర్వహించే పరీక్షకు తగ్గించిన సిలబస్‌తో పాటు, సవరణ నిబంధనలు వర్తిస్తాయని ఈ ప్రకటించింది. కొత్త సిలబస్‌ను నీట్ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని విద్యార్థులు, కాలేజీలకు సూచించింది.

ఆ హిందీ కోర్సులు డిగ్రీతో సమానం కాదంటూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు

హిందీ విద్వాన్, మాధ్యమ, విశారద కోర్సులు డిగ్రీతో సమానం కాదని విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోని వివిధ హిందీ బోధనా సంస్థల నుంచి పూర్తి చేసిన ఈ కోర్సులు డిగ్రీతో సమానం కాదని విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజాగా దీనిపై వివరణ కోరుతూ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా విద్యాశాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

478 మందికి వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీతోఫా

విజయనగరం: వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం క్రింద జిల్లాలోని 478 మంది నవ వధువులకు రూ.2కోట్లు, 79 లక్షల 90వేలు విడుదల అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేశారు. కలెక్టరేట్‌లో దీనికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, లబ్ధిదారులకు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగులు, ముస్లింలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఈ ఏడాది నాలుగో విడత క్రింద ఈ ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ పథకం క్రింద ఈ ఏడాదిలో ఇప్పటివరకు జిల్లాలో 2,794 మందికి రూ.16.46 కోట్లు మేర లబ్ధి చేకూరింది. ఆగస్టు 1 నుంచి అక్టోబరు 31 మధ్య వివాహాలు చేసుకున్న వారికి, ఈ ఏడాది నాలుగో విడత ప్రోత్సాహకం అందించారు. ప్రస్తుత లబ్ధిదారుల్లో బిసిలు 413 మంది, ఎస్సీలు 49, ఎస్టీలు 8, దివ్యాంగులు 8 మంది ఉన్నారు. వీరిలో కులాంతర వివాహాలు చేసుకున్న వారు 17 మంది కాగా, దివ్యాంగులను వివాహం చేసుకున్నవారు 8 మంది ఉన్నారు. ఈ పథకం క్రింద ఇస్తున్న వివాహ ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం భారీగా పెంచింది. ఎస్సీలకు రూ.లక్ష, ఎస్సీ కులాంతర వివాహాలకు రూ.1.20లక్షలు, ఎస్టీలకు రూ.లక్ష, ఎస్టీ కులాంతర వివాహాలకు రూ.1.2లక్షలు, బిసిలకు రూ.50వేలు, బిసి కులాంతర వివాహాలకు రూ.75వేలు, మైనారిటీలకు రూ.లక్ష, దివ్యాంగులకు రూ.1.5లక్షలు, వెల్ఫేర్ బోర్డులో రిజిస్టర్ చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులకు రూ.40వేలు చొప్పున వివాహ ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారు. అయితే వధువుకు 18 ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు నిండి ఉండాలి. వారిద్దరూ కనీసం పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

అర్హులందరికీ కల్యాణమస్తు: జిల్లాలోని అర్హులందరికీ వైఎస్ఆర్ కల్యాణ మస్తు, షాదీ తోఫా వర్తిస్తుందని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కల్యాణచక్రవర్తి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ పథకానికి సచివాలయాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది నాలుగో విడత క్రింద 478 మందికి రూ.2.79కోట్లు జమ అయ్యిందని తెలిపారు. ప్రతీ ఏటా నాలుగు విడతలుగా మూడు నెలలకోసారి ఈ ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం విడుదల చేస్తోందని అన్నారు. యువతీయువకుల్లో విద్యను ప్రోత్సహించడానికి, వధూవరులిద్దరూ పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్న నిబంధన పెట్టారని చెప్పారు అలాగే బాల్య వివాహాలను నివారించే ఉద్దేశంతో కనీస వయో పరిమితిని వధువుకు 18ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు నిండి ఉండాలన్న నిబంధన విధించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి రామానందం, గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1 కోటి 76 లక్షల కళ్యాణమస్తు ఆర్థిక సాయం విడుదల

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఈ ఏడాది జూలై - సెప్టెంబరు త్రైమాసికంలో వివాహం చేసుకున్న 177 జంటలకు రూ.1 కోటి 76 లక్షల 30 వేల కళ్యాణ మస్తు, వై ఎస్సార్ షాదీ తోఫా ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ప్రభుత్వ జమ చేసింది. గురువారం తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుండి సీ ఎం ఇ ఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పధువుల తల్లుల ఖాతాలకు ఆర్థిక సహాయం జమ చేయు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు (ఎ) సామాజిక వర్గానికి ఇద్దరకు రూ.1 లక్ష, బిసి (బి) వర్గానికి 5గురికి రూ.3 లక్షలు, బిసి (డి) నలుగురికి రూ.2 లక్షలు, ఎస్సీలు నలుగురుకి రూ.4 లక్షల 40 వేలు, 162 మంది ఎస్టీలకు రూ. 1 కోటి 66 లక్షల 60 వేలను ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు మంచి చేయాలని సంకల్పంతో పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు కళ్యాణమస్తు, షాదీతోఫా ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎక్కడ నుండి వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన వధూవరులకు నమూనా చెక్కును పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో బ్రోకర్ చైర్మన్ శతక బుల్లిబాబు, డి ఆర్ డి ఎ పిడి వి. మురళి, వెలుగు ఎపిఎంలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కుల గణ సర్వేపై అవగాహన సదస్సు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు అధ్యక్షతన కుల గణ సర్వే మరియు ఆడుదాం ఆంధ్ర అనేదాని మీద మండలలో గల పంచాయితీ కార్యదర్శులు, డ్వాక్రా ఎస్.ఎస్.జ.ల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు, ఎస్ఆర్ఈజిఎస్ సిబ్బందికి అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసి రాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూన అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, గొర్లివాన్సుపాలెం సర్పంచ్ గొర్లి గోపి, ఎంపీటీసీ వరలక్ష్మి ఎరుకు నాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు కంచిపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

21 రోజుల లోపు ధాన్యం కొనుగోలు చెల్లింపులు జమ

విజయనగరం: ధాన్యం కొనుగోలు చెల్లింపులకు ప్రభుత్వం 21 రోజులు లోపు జమ చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ విజయనగరం జిల్లా వారి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్ 2023 - 24 ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం విజయనగరం జిల్లాలో మొదటగా మెరకముడిదాం మండలం సొమలింగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుంచి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలుపెట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులకు ప్రభుత్వం 21 రోజులు లోపు జమ చేయబడతాయని గడువు ఇచ్చినప్పటికీ వారం రోజులలోపే చెల్లింపులు జరుగుతాయని విశ్వసిస్తున్నానని అన్నారు.

రైతు పండించిన ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. ప్రతి ఒక్క రైతుకు అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై మీనా కుమారి, జెడి అగ్రికల్చర్ రామారావు, మండల నాయకులు తాడ్డి వేణు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్ వి రమణరాజు (పెద్దబాబు), మాజీ జెడ్పిటిసి కోట్ల వెంకటరావు, పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు), జే సి ఎస్ కన్వీనర్ కె. రాము, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలోనే పూర్తి అవగాహన ఉంది : ఉమా

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ, వికసిత్ భారత్ సంకల్పయాత్ర పర్యవేక్షకులు ఉమా నండూరి గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని విధాన గౌతమి సమావేశ మందిరంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై ఇతర రాష్ట్రాల్లో కన్నా ఇక్కడ ప్రజల్లో పూర్తి అవగాహన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంకా ఈ పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. వివిధ పథకాలు పొందిన లబ్ధిదారులను గుర్తించి వారి అభిప్రాయాలను ప్రజలకు తెలియ చెప్పాలని ఆమె సూచించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ స్కీములపై క్విజ్ కాంపిటేషన్స్ నిర్వహించి వారిలో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ప్రతి గ్రామానికి వెళ్లేందుకు ఒక షెడ్యూల్ తయారు చేయాలని ఆమె సూచించారు. గ్రామంలోకి ఐతుకి వ్యాన్ వెళ్లక ముందే ఆ గ్రామంలో ఎక్కడ వ్యాన్ నిలువుదుల చేస్తే ప్రజలందరికి వీలుగా ఉంటుందో ముందుగానే గుర్తించి ఆ గ్రామ ప్రజలకు తెలియజేయాలని ఆమె అన్నారు. ఈ నెల 24వ తేదీ నుండి జనవరి 25, 2024 వరకు ఈ కార్యక్రమం దేశమంతా జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, హాస్టల్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు చిన్న చిన్న స్టాల్సును ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తక్కువ సమయంలో వివరించాలని ఆమె సూచించారు. ఒక వాహనం ద్వారా రోజుకు రెండు గ్రామాలలో వికసిత్ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కాకినాడ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను చేపట్టిన కార్యాచరణ నిర్వహణ ఏర్పాట్లు బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా॥ కృతికా శుక్లా మరియు ఇతర జిల్లా యంత్రాంగాన్ని జాయింట్ సెక్రెటరీ ఉమా నండూరి ప్రత్యేకంగా అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో రానున్న 60 రోజులు ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సహపూరిత వాతావరణంలో, మంచి సమన్వయంతో పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు.

కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ కళాక్షేత్రాలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వ కల్చరల్ సెక్రెటరీతో సమన్వయం చేసుకుని కళాక్షేత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రెండు చేల జనాభాకు ఒక సెక్రెటేరియట్, ఒక హెల్త్ క్లినిక్, అర్‌బికి లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని వాటి ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు సత్వరమే అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై కూడా ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని, పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అన్ని పథకాలు అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంబంధించిన అన్ని స్కీములు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కాకినాడ జిల్లా కలెక్టర్ డా॥ కృతికా శుక్లా మాట్లాడుతూ వివిధ వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గత నాలుగున్నర సంవత్సరాలలో అర్హులైన లబ్ధి దారులందరూ ప్రయోజనం పొందారన్నారు. మిగిలిన కుటుంబాలకు కూడా ఈ పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన వారికి ఈ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి అందరూ పొందుతున్నారా లేదా గుర్తించి అందకపోతే అర్హులైన వారిని రిజిస్టర్ చేసుకోవడం, జిల్లాలోని 385 గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు పటిష్ట ఏర్పాట్లుచేశామన్నారు. కేంద్రం నుంచి వచ్చే మూడు వాహనాల ద్వారా రోజుకు రెండు గ్రామాల చొప్పున ఆయా డివిజన్లో పర్యటించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని మరింత ప్రయోజనం పొందే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, స్టాండప్ ఇండియా, జననీ శిశు సురక్ష కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల్, గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం అవాస్ యోజన తదితర పథకాలకు సంబంధించిన వివరాలను ప్రచారం చేయడానికి,

పథకాలకు అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందచేసే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలాక్కియా, జిల్లా పరిషత్ సీఈవో ఎం. వెంకటరమణారెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జె. నరసింహ నాయక్, డి పి ఓ కె.భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ జె డి. విజయ్ కుమార్, డి ఆర్ డి ఎ, పి డి కె.శ్రీ రమణి, జనిడిఎస్ పిడి కె. ప్రవీణ, పశు సంవర్ధక శాఖ జె డి ఎన్. సూర్యప్రకాష్ రావు, ఎల్డీఎం సిహెచ్ఎస్ వి. ప్రసాద్, పరిశ్రమల శాఖ జి ఎం టి. మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

26నే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలి

విజయనగరం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం జరపాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా అధికారులు తమ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరపడంతో పాటు తమ పరిధిలోని క్షేత్రస్థాయి కార్యాలయాల్లోనూ ఆరోజు ఉదయం 11 గంటలకు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఒక సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఆయా కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి వినిపించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని ప్రభుత్వ శాఖల అధికారులు, వారి సిబ్బంది ఉదయం 10.30 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ఏకాదశి పర్వదిన సందర్భంగా తరలివచ్చిన భక్తులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ఉపమాకలో వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయములో కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. తెల్లవారు జాము నుండి స్వామికి పూజలు నిర్వహించారు. ప్రక్కనే లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో కూడా అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానంలోని అర్చకులు తగు సదుపాయాలు కల్పించారు. ఈశ్వరాలయంలోని ప్రధాన అర్చకులు మహేష్, సంతోష్ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలానే గరుడాద్రి పర్వతం పై వేంచేసియున్న కల్కి వెంకటేశ్వర స్వామి వారికి కొండపైన, దిగువ ఉన్న ఉత్సవమూర్తులకు, వేణుగోపాల స్వామి వారికి పూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రధాన అర్చకులు వరప్రసాదా చార్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పక్కనే ఉన్న రాజయ్యపేట సముద్ర స్నానమునకు వెళ్లి భక్తులు పుణ్య స్నానములు ఆచరించారు.

పట్టణంలో ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి 98వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గవరపాలెం నిదానం దొడ్డిలో ఉన్న సత్యసాయి మందిరం, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న సత్యసాయి మందిరాల్లో ఆలయ నిర్వాహకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. స్వామివారికి పూజలు సమర్పించడమే కాకుండా పురవీధుల్లో సత్య సాయిబాబాను పల్లకీలో ఊరేగించారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు మల్ల సాయి నాగ జగదీష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ 98వ జయంతి వేడుకల్లో పాల్గొనే భాగ్యం చాలా ఆనందాన్ని కలిగించిందని, ఈరోజు వేల మందికి అన్న సమారాధన కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల నాయుడు, వేగి జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిన కర్జాపల్లి గ్రామస్తులు

పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్): జి మాడుగుల మండలం వంతల పంచాయతీ కర్జపల్లి గ్రామంలో పలువురు జనసేన పార్టీలో చేరారు, గురువారం జనసేన అడ్వైజర్ కిల్లో రాజన్ అధ్యర్యంలో జి.మాడుగుల మండల నాయకులు మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కార్యనిర్వహక కమిటీ సభ్యులు తాంగుల రమేష్, బూత్ కన్వీనర్ కొర్ల భాను ప్రసాద్ కార్య నిర్వాహక మండల అధ్యక్షులు, మసాడి సింహాచలం, గ్రామ పర్యటన చేశారు, గ్రామంలోని త్రాగునీరు ప్రధాన సమస్యలు మరియు పాఠశాల, అంగన్వాడి బిల్డింగ్, సిసి రోడ్లు డ్రైనేజీలు, మరియు ప్రభుత్వం నుంచి ఒక్క ఇల్లు కూడా సాంక్షన్ చేయకపోవడం వంటివి అనేక సమస్యలు ఆ గ్రామంలో ఉన్నాయని గుర్తించారు ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులతో సమావేశమై 'మన పాడేరు ఎమ్మెల్యే గడవగడపకు వెళ్ళినప్పటికీ కూడా ఇచ్చిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చలేదు, త్రాగడానికి మంచినీటి కోసం ప్రతిరోజూ ఒక మైలు దూరం వెళ్తున్నాం. ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాన్ని పసిగట్టి విసిగిపోయాం. అందుకే జనసేన పార్టీ నాయకులను పిలిచాము. మా యువత జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను మాకు వివరించారు. అందుకే మేము పార్టీలో చేరాలనుకుంటున్నాం. జనసేన పార్టీలో గ్రామ ప్రజలంతా చేరడం జరిగింది. జనసేన పార్టీ ద్వారానే మా గ్రామ అభివృద్ధి జరుగుతుందని దృఢంగా నమ్ముతున్నామ'ని గ్రామస్తులు తెలియజేశారు. 'మా సమస్యలపై పోరాటం చేయడానికి ముందుకొచ్చిన జనసేన పార్టీ నాయకులను తప్పకుండా మా గ్రామం తరపున రుణపడి ఉంటామ'ని గ్రామస్తులన్నారు. మొట్టమొదటిసారిగా తమ సమస్యలను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చిన పార్టీ జనసేన పార్టీయన్నారు. అందుకే జనసేన పార్టీని అడుకుంటామని మేమంతా పార్టీకి అండగా ఉంటామని తెలియజేశారు ఇందుకు జనసేనపార్టీ నాయకులు స్పందిస్తూ ఏ గ్రామానికి వెళ్లిన అభ్యుదయ భావాలున్న యువకులు నూరని వారంతా గిరిజన రాజకీయ స్థితి గతులపై అవగాహన కలిగివున్నారన్నారు. మాకు ఖచ్చితంగా యువత కీలక పాత్రగా ఉన్నారని దానికి కారణం అనేక రంగాల్లో పవన్ కళ్యాణ్ గారు తీసుకోబోయే సంస్కరణల విషయమై పూర్తి నమ్మకం పెట్టుకున్నారన్నారు. అలాగే రైతులకు అనేక విషయాల్లో మంచి ఆలోచన చేసియున్నారన్నారు. మీరంతా యువతకు జనసేనపార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తాంగుల రమేష్, మసాడి సింహాచలం, బూత్ కన్వీనర్ కొర్ల భానుప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన పంచదార్లలో శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తీక శుద్ధ బహుళ ఏకాదశి పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకుగాను భక్తులు బారులు దీరారు. తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో ఉండి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఆలయ ఆవరణలో పసుపు కుంకుమలతో పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

శుద్ధ ఏకాదశినాడు శివాలయాలకు పోటెత్తిన భక్తులు

రావికమతం, (విశాఖ సమాచారమ్): కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. కార్తీక మాసం మొదటి సోమవారం అనంతరం వచ్చే శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రం రావికమతంలోని శివ పంచాయతన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రాచకొండ ఆంజనేయ మూర్తి, లక్ష్మీనారాయణలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలను స్వామివారికి నివేదించారు. అదేవిధంగా మేడివాడ శివాలయం వద్ద, కొత్తకోట మేజర్ పంచాయితీ గ్రామంలోని శివకేశవ ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

జగనన్నే మరల ఆంధ్రాకి అవసరం-ఎంపీపీ,జెడ్పిటిసి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో అవినీతి రహితమైన సంక్షేమ పాలన అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికే దక్కుతుందని ఎంపీపీ బోడెపు గోవింద్ అన్నారు. గురువారం యలమంచిలి మండలం మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామ సచివాలయం 2లో జరిగిన వై ఎస్ సీఎం జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి, కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారిపై ప్రేమతో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సచివాలయం 2 పరిధిలో రూ.4.69 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో అనేక సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ జమ చేశారని, ఇలాంటి సంక్షేమ పాలన కావాలంటే ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న అవసరం ఉందన్నారు. తదుపరి జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, అమ్మ ఒడి పథకాలతో పాటు నాడు నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దరన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలతో రాష్ట్ర పాలనలో పెనుమార్పులు తీసుకొచ్చారని చెప్పారు. సీనియర్ నాయకులు సేనాపతి రాము మాట్లాడుతూ పేదలకోసం నిరంతరం పాటుపడుతున్న వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని మరో పదికాలాలపాటు సీఎంగా చేసుకుంటామని పేదలు భావిస్తున్నారని, ప్రతిపక్షాల్లోని వారు కూడా మనసులో అదే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మండప నిర్మాణాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జడ్పీటీసీ

చోడవరం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలోని టిటిడి నిధులతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పైతిమాంబ ఆలయ మండప నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా జిల్లా జడ్పిటిసి ఫారం అధ్యక్షులు స్థానిక జడ్పిటిసి దొండా రాంబాబు నాయకులతో కలసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పేదిరెడ్ల మాణిక్యం బాషా, వాలంటీర్లు తదితరులు గురువారం పాల్గొన్నారు.

సత్య సాయి బాబా జయంతి సందర్భంగా మహా నారాయణ సేవ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి మండలంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జయంతి ఉత్సవాలను నక్కపల్లి భగవాన్ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే స్వామి వారిని ఊరేగింపు చేశారు. పూజలు నిర్వహించారు 11:30 నుండి మహా నారాయణ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు కొత్త భగవాన్, కక్కిరాల సురేష్, కొత్త రాము కొత్త నానాజి, పచ్చి పులుసు రమేష్ తదితరులు పేదలకు సాయంత్రం సమయంలో దుప్పట్లను పంపిణీ చేశారు.

బ్యాంకు ఖాతాలు సీజ్ అవుతున్న మహమ్మారి బిట్ కాయిన్ జూదం

కేంద్రప్రభుత్వం దీన్ని నిషేధించాలి.. పలువురి డిమాండ్

హైదరాబాద్, (అర్ఎన్ఐ): ఈ శతాబ్దంలోనే అత్యంత భయం కరమైన కరోనా వైరస్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడ లాడించింది. ఆ పీడకల నుండి కొద్ది కొద్దిగా కుదుట పడుతుండే పులిమీద పుట్రలా ఆన్లైన్ జూదం "బిట్ కాయిన్" రూపంలో నేడు దేశాన్ని కుదిపేస్తోంది. సాఫ్టవేర్ గురించి క్షుణ్ణంగా తెలిసిన వారు, కంప్యూటర్, ఆంధ్రాయిడ్ ఫోన్ టెక్నోలజి తెలిసిన వారు కూడా మోసకారులు విసిరిన బిట్ కాయిన్ జూదంలో చిక్కుకుని లక్షలు, కోట్లు పోగుట్టుకున్న వారు, అప్పులపాలై కొంప విడచి పరారైన వారు కూడా వున్నారంటే ఈ వైరస్ దేశ ప్రజలను ముఖ్యంగా యువతను నిట్టనిలువునా కొంపలు కూల్చేస్తోందని చెప్పాలి. కొందరు మాఫియా ద్రోహులు తమ చేతికి మట్టి అంటకుండా ఒకరి మొబైల్ మరొకరితో లింక్ పెట్టి విసిరిన ఒక ఆన్లైన్ మెస్సేజ్ లేదా ఎస్ ఎం ఎస్, వాట్సాఅప్ లలో టెంప్ట్ అయిన వారు తొలిసారిగా మురిపిస్తూ ఏదో ఒక అకౌంట్ నుండి డబుల్ లేదా భారీ మొత్తాలను జమ చేయిస్తారు. అలాగే మళ్ళీ ఇంతపెద్ద మొత్తం ఆన్లైన్‌లో తన అకౌంట్‌లో పడగా చూసుకుని తిరిగి ఇంతకు ఇంత పొందవచ్చనే ప్రేరణతో మరింత పెద్ద మొత్తాలు మోసగాళ్లు చెప్పిన అకౌంట్లో వేసి లక్షలు, కోట్లు కూడా పోగొట్టుకున్న వారు అప్పులపాలై తిప్పలు పడుతున్నారు. ఇలా నష్టపోయిన వారు, మోసగాళ్ళైన నిర్వాహకులు చెప్పిన నెంబరు గుర్తించి తాము ఈనెంబర్ కి మోసపోయామని సైబర్ క్రైం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఆ అకౌంట్ సీజ్ చేస్తారు. అంతే కాదు ఆ సీజ్ చేసిన ఖాతాదారు పేటిఎం, ఏ టి ఎం, లేదా ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా ఎవరికి చేసినా బ్యాంకు లోని యు టి ఆర్ సిస్టమ్ ద్వారా తెలుసుకుని వారి అకౌంట్లు కూడా సీజ్ అయ్యే అవకాశం ఉందని సైబర్ క్రైం వర్గాల ద్వారా తెలిసింది. ఇది ఎంత భయంకరంగా ఉందంటే అభంశుభం తెలియని ఒక టీకోట్టు లో టీగ్రాగి ఇలా బిట్ కాయిన్ మాఫియాలో చిక్కుకున్న వ్యక్తి టీ కోసం 10 రూపాయలు చెల్లించినా తన ఖాతా ఎందుకో తెలియకుండా యు టి ఆర్ ద్వారా తెలిసి సీజ్ అవుతుంది. ఇలా వందల్లో భాదితులు తమ అకౌంట్లు సీజ్ అయిపోయిన డబ్బు పోగా వున్న బ్యాలెన్స్ మొత్తం కూడా పొందలేక పోవటం ఒక ఎత్తు అయితే, మరికొందరు సాఫ్ట్ వేర్ లేదా ఇతర కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు జీతం కోసం ఇచ్చిన తమ ఖాతా నెంబర్లు సీజ్ అయితే ఏమి చెయ్యాలో తెలియక, జరిగిన విషయం చెపితే క్రమశిక్షణా చర్యల క్రింద ఉద్యోగానికి ఎసరు వస్తుందేమోనని తలలు పట్టుకుని కూర్చుంటున్నారు. ఖాతా నెంబరు మార్చాలంటే చాలా తతంగం ఉంటుంది. సైబర్ క్రైం వర్గాల వివరణ ప్రకారం వారి ఖాతాలోకి జీతాలు జమ అవుతాయని, అయితే తీసుకోవటం సీజ్ అయినందున కుదరదని తెలిసింది. మనదేశంలో ఈ బిట్ కాయిన్ జూదం లేదా క్రీడపై నిషేధం లేదని అలాగని మోసపోయిన వారు నిర్వాహకులు చెప్పిన పలాన ఖాతా నెంబరుకి పైకం వేసి మోసపోయానని కేసుపెడితే బ్యాంకు యూ టి ఆర్ సిస్టమ్ ద్వారా ఆ ఖాతాతో పాటు ఆ ఖాతా నుండి ఎవరికి ఎలా చెల్లించినా కూడా అంటే ఒకవేళ 10 రూపాయలు టీకి చెల్లించినా అభం శుభం తెలియని ఆ టి కొట్టు దారు కాతా కూడా సీజ్ అవుతుందని తెలిసింది. ప్రస్తుతం ఈ బిట్ కాయిన్ వైరస్ దడ దడ లాడిస్తోంది. దీనిపై ఇంకా పూర్తి వివరములు లేకపోయినా ఈ ఊబిలో చిక్కుకున్న, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు గిలగిల్లాడుతున్నారు. ఇది మరింత విజృంభించక ముందే మొదటి దశలో వున్న ఈ ఆన్లైన్ మోసం బిట్ కాయిన్ వలలో చిక్కుకున్న కొంపలు కొల్లేరు కాకముందే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు. ఇలా చిక్కుకున్న వారి ఖాతా నుండి, వెళ్లిన వారి ఖాతాలు కూడా తెలియకుండా సీజ్ అయినట్లయితే ప్రధాని నరేంద్ర మోదీ ఆశయం అయిన డిజిటల్ పేమెంట్‌లు అంగీకరించాలంటే అనుమానపడి ఆశయానికి గండి పడకముందే ఈ జూదాన్ని లేదా మోసపూరిత క్రీడను, దాని వెనుకున్న మాఫియాను అదుపులో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

జిల్లాలో 350 లబ్ధిదారులకు రూ.2.14 కోట్ల వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా 350 జంటలకు ఆర్థిక సాయంగా రూ.2 కోట్ల 14 లక్షల 25 వేలు ఇస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లబ్ధి దారులకు మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం కల్పిస్తున్న కళ్యాణమస్తును వినియోగించు కోవాలని కోరారు.

అంతకుముందు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాకు అర్హులైన జంటలకు ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డైజ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల విభాగంలో నాక్ విజయోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో నాక్ విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ సమిష్టి కృషితో అత్యుత్తమ స్థానాన్ని చేరుకోవడం సాధ్యపడిందన్నారు. పరీక్షల విధానం, మూల్యాంకనం, ఫలితాల విడుదల వంటి విభిన్న అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారన్నారు. పటిష్టమైన పరీక్షల విభాగాలు ఏయూకు కీలకంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్.మూర్తి, ఆచార్య కె.రమాసుధ, ఆచార్య ఎస్.కె.వలీ, ఐపిఆర్ వైర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, పి.రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన సంఘటన యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి గ్రామంలో రామాలయం వద్ద చోటు చేసుకుంది. గురువారం ఉదయం జరిగిన ఈ ఘటనపై స్థానికుల నుంచి సమాచారం అందుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.రాంబాబు తన సిబ్బందితో హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బి.నాగేశ్వరరావు, డి.నాగరాజు, బి.లోవతల్లిలకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమై సుమారు రూ.2,50లక్షల నష్టం వాటిల్లిందని, తాము సకాలంలో చేరుకోవడంతో సుమారు రూ.4లక్షల రూపాయలు మేర కాపాడగలిగామన్నారు. ఈ ప్రమాద ఘటనతో బాధితులు నిరాశ్రయులు అయ్యారు. ఇంటిలోని సామాన్లు మొత్తం కాలిపోవడంతో వారు కట్టుబట్టలతో మిగిలారు. భాధితుడు బి.నాగేశ్వరరావుతో విశాఖ సమాచారమ్ ప్రతినిధి ఫోన్ లైన్ లో మాట్లాడగా వెనక నుంచి కమ్ములు కాలడం మొదలయ్యాయని తాను బయటకు వెళ్లానని ఇంట్లో ఆడవాళ్ళు ఇంటి ముందు వైపు తమ పనులను తాము చేసుకుంటూ చూసుకోలేదన్నారు. భూమి తాలూకు పత్రాలు, బట్టలు, ఇంట్లో మిద్దె మీద ఉన్న సారె కాలిపోవడంతో తాము కట్టుబట్టలతో మిగిలామన్నారు.

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గోకివాడ శివారు మూల కొత్తూరు గ్రామంలో జల జీవన్ మిషన్ పనులను గ్రామ సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనారాయణ,ఎంపిటిసి --అల్లవరపు నాగేశ్వరరావు బాబ్జి

ఇంటింటి కుళాయి పనులు ప్రారంభించిన సర్పంచ్, ఎంపీడీసీ

గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.35 లక్షల వ్యయంతో "జల జీవన్ మిషన్" ద్వారా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా వాటర్ పైపు లైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలో ప్రతి ఇంటికి తాగు నీటి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ పీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు, పాన్నగంటి గంగరాజు, మత్తుత్తి సత్యారావు, ముల్లి త్రిరాములు, ఊరుకోటి రాము, కార్యకర్తలు, నాయకులు, కాంట్రాక్టర్ నగిరెడ్డి వెంకట రమణ, సివిల్ ఇంజినీర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owner by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676